Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

P.V.Narayana
☎ : (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 116 విశాఖపట్నం, 13 ఫిబ్రవరి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పివికి భారతరత్నం లభించడం ఒక్క తెలుగువారికే గాక దేశ ప్రజలందరికీ కూడా ఒక గౌరవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పివికి భారతరత్నం లభించడం ఒక తెలుగువారికే గాక దేశ ప్రజలందరికీ కూడా ఒక గౌరవం. ముఖ్యంగా తెలుగు వారికి ఇది గర్వకారణం. దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు పాలనలో ఒక కొత్త ఆర్థిక శకానికి నాంది పలికారు. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనతో ఆర్థికంగా క్లిష్ట పరిస్థితికి చేరుకున్న భారత దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృత ఆర్థిక విధానాలతో గట్టెక్కించిన ఘనుడు శ్రీ పీవీ నరసింహారావు. పివి నరసింహారావు బిజెపికి సంబంధించిన వ్యక్తి కానప్పటికీ దేశానికి ఆయన చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీ భారతరత్న అవార్డును ప్రధానం చేయడం మా పార్టీ సంస్కృతికి, విధానాలకు అద్దం పడుతోంది.

బిజెపి దేశ సేవ చేసినటువంటి వ్యక్తులను పార్టీలకు, కులాలకు, వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా గుర్తిస్తుందనడానికి ఇది నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2004 నుండి 2024 వరకు అధికారంలో ఉన్నప్పటికీ పివి గారు చేసిన సేవలను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇవ్వలేదు. పీవీ గారిని మరణానంతరం కూడా ఘోరంగా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. పివి నరసింహారావు పార్థివ దేహాన్ని కూడా కాంగ్రెస్ ఆఫీసులోకి రానియకుండా అవమానించిన ఘోర చరిత్ర సోనియా మరియు రాహుల్ గాంధీది.

కానీ రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోడీ గారు బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్లతో పాటు పీవీ నరసింహారావు గారిని కూడా వారి స్థాయికి తగ్గ సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవించారు. ఇది దేశ సేవ చేసిన వారి పట్ల ప్రధానికి గల గౌరవానికి నిదర్శనం. రెండు తెలుగు రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ, శ్రీ పివి నరసింహారావు గారికి స్మారక చిహ్నం నిర్మించి, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించి, ఆయన పేరు మీద అవార్డులు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాను అని జీవీఎల్ తెలిపారు.

ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయి అవగాహన తప్పనిసరి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, అందుకనుమే ఈ శిక్షణ తరగతులని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.

లోక్‌సభ, లోక్‌సభ పరిధిలోని శాసనసభ నియోజక వర్గ ఏ.ఆర్.ఓల తొలివిడత శిక్షణ కార్యక్రమం సోమవారం ఉదయం ఏయు కెమికల్ ఇంజినీరింగ్ బ్లాక్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ స్థాయి మాస్టర్ ట్రైనీ సమీర్ అహ్మద్ జాన్, జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జునలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఈవిఎంలు, ఓటర్ల జాబితా, ఎన్నికల అధికారులు ప్రధానమని, ఈ ప్రక్రియ పూర్తయినట్లు వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఆర్ఓలతో పాటు ఏఆర్ఓలు కీలకమని అన్నారు. గతంలో చాలా ఎన్నికలకు హాజరైనప్పటికీ, ఈ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను తు.చ తప్పక పాటిస్తూ ముందుకు వెళ్లాల్సి ఉందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో 1000 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తొలి విడత శిక్షణను నేడు విశాఖ, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో ప్రారంభించు కున్నామని, ఈ నెలాఖరులోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తికానున్నట్లు వివరిం చారు. శిక్షణ కొరకు జాతీయస్థాయి మాస్టర్ ట్రైనీలు వచ్చారని, వారి శిక్షణలో ఎన్నికలు ప్రారంభం నుంచి ముగిసే వరకు కొనసాగాల్సిన ప్రక్రియ పై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులు కృషిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ (మిగతా 2లో)

ఏపీ డీఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదల - పరీక్ష తేదీలివే

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పోస్టుల భర్తీకి చకచకా ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం 6,100 ఉపాధ్యాయ కొలువుల భర్తీకి ఏపీ డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం (ఫిబ్రవరి 12) విడుదల చేశారు. మొత్తం పోస్టుల్లో ఎస్జీటీ పోస్టులు 2,280, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2,299, (మిగతా 2లో)

చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్ పై సుప్రీంలో కీలక పరిణామం..!

ఏపీలో ఎన్నికల సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చంద్రబాబు పైన సీఐడీ నమోదు చేసిన కేసుల్లో వరుసగా ఛార్జ్ షీట్లు దాఖలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్కిల్ స్కాంలో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ ను రద్దు చేయాలని సీఐడీ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీని పైన సుప్రీం (మిగతా 2లో)



భారత రత్న పి.వి.నరసింహారావుతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఆర్‌పిఓలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం ఉదయం విశాఖపట్టణం రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ బీచ్‌రోడ్డులోని పోలీస్ మెస్‌లో సమావేశమయ్యారు.

రిటైర్డ్ పోలీసు ఆఫీసర్లు అంతా పూర్వ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు గారికి తమ గౌరవ వందనం సమర్పించి, నివాళులర్పించారు. భారత ప్రభుత్వం 'భారత రత్న' గౌరవాన్ని ప్రకటించిన సందర్భంగా పి.వి.నరసింహారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు.

సీనియర్ ఆర్‌పిఓ కృష్ణంరాజు, కెంబూరి రామకృష్ణ, టి.ఎస్.ఆర్. ప్రసాద్, ఎస్.దివాకర్, కె.కె.ఆచారి, ప్రకాశరావు, రామ్ నాయుడు, సురేష్ బాబు, శిఖామణి తదితరులు మాట్లాడుతూ సర్వీస్ కాలంలో దేశభక్తుడు, గొప్ప దార్శనికుడు అయిన పి.వి.నరసింహారావు గారితో తమకు ఏర్పడిన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

విప్లవాత్మకమైన ఆర్థిక సంస్కరణల ద్వారా భారత ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచిన తీరును, ధైర్యంగా ముందడుగు వేసి గ్లోబల్ మార్కెటింగును భారతదేశంవైపు ఆకర్షించిన తీరు, దూరదృష్టిగల నాయకత్వం వంటి విషయాలలో పి.వి.నరసింహారావుగారిని స్మరించుకున్నారు.

ఆర్‌పిఓ ట్రెజరర్ ప్రేంబాబు అసోసియేషన్ సభ్యులకు ఆర్థిక లావాదేవీలను చదివి, వివరించారు.

పి.వి.నరసింహారావు గారికి భారత రత్న వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభకు ఉత్సాహంగా విచ్చేసిన వారందరికీ జనరల్ సెక్రెటరీ ఎన్.ఎస్. ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయం, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆర్థిక వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ సోల్మన్ ఆరోక్య రాజ్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రయోజనాలు అందిస్తోందని పేర్కొన్నారు. విశాఖ వేదికగా సోమవారం ఆయన జివిఎంసి పరిధిలో జోన్-5 నందు 61వ వార్డులో మల్కాపురం నందు మరిడిమాంబ కళ్యాణ మండపం నందు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందని, ప్రపంచంలో 5వ ఆర్థిక వ్యవస్థగా వున్న మన భారత దేశం రాబోయే కాలంలో 3వ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందన్నారు. రెండు కోట్ల మంది మహిళలకు లక్షాధికారులను చేయడమే సంకల్ప యాత్ర ధ్యేయమన్నారు. మహిళలు, యువత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. కనీస అవసరాల కల్పన దిశగా ప్రతి ఒక్కరికి గృహాలను అందించి మౌలిక వసతులను కల్పించామన్నారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం పోషణ్ అభియాన్, దీనదయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన, పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన తదితర పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ, ఆర్థిక ఫలాలు అందాయని ఆయన గుర్తు చేసారు. భారత్ దేశం ఆర్థిక వ్యవస్థగా పెంపొందించడానికి పరిశ్రమలు, ఆదాయ మార్గాలు పెరగాలని ఆ దిశగా గత మూడు సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్ లో భారీగా కేటాయింపులు చేసి కొన్ని వేల, లక్షల కిలోమీటర్ల రోడ్లు, రైల్వే లైన్లు, పోర్టులు అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. ఇవన్ని తెలియ పరచటం కోసమే గత రెండు మాసాల నుండి వికసిత్ భారత్ (మిగతా 2లో)

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

పరమ గురువుల దివ్యాశీస్సులతో

కంచి పరమాచార్య శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు | బ్రహ్మర్షి శ్రీ శ్రీ శ్రీ 1011 బర్వాని దాదాజీ | మాస్టర్ సి.వి.వి. గారు | మాస్టర్ ఇ.కె.గారు | మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

శ్రీరామ షడక్షరపూర్వక హనుద్వైభవ మహాయాగం
మరియు
హనుమద్వైభవ ప్రవచనములు
సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే

ఎబిసి పార్క్, (శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్ -6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం నందు

తేదీ: 8-2-24 నుండి 14-2-24 వరకు
ప్రతిరోజు సాయంత్రం గం॥6.30 నుండి గం॥8.30 వరకు
"హనుమద్వైభవ ప్రవచనములు" (హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో) నిర్వహించబడును
ప్రతి రోజు సాయంకాలం గం॥5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును

సాంస్కృతిక కార్యక్రమములు

8-2-24 శ్రీమతి రత్నమాల బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
9-2-24 శ్రీమతి మానం లక్ష్మి బృందంచే "కోలాటం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమద్విర్తనలు)
10-2-24 శ్రీమతి కొడుకుల కృష్ణవేణి బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
11-2-24 శ్రీ ఆకొండి వేంకటరావు బృందంచే "భక్తి సంగీతము"
12-2-24 శ్రీమతి కల్పన (మద్రాస్) చే "కూచిపూడి నృత్యం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమద్విర్తనలు)
13-2-24 శ్రీ దుర్గారావు చే "భక్తి సంగీతము"
(శ్రీ ఎం.ఎస్ రామారావు విరచిత "సుందరకాండ")
14-2-24 శ్రీ చైతన్య బ్రదర్స్ బృందంచే భక్తరామదాసు కీర్తనలు "భక్తి సంగీతము"

గమనిక : ప్రతి రోజు
ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు
విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
కార్యక్రమ వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కోలనీ, విశాఖపట్టణం.

వివరాలకు : శ్రీమతి అరుణ గాయత్రి
సెల్ : 9160885953

ఇట్లు
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
ఆహ్వాన సంఘం

జీవీఎంసీ 4వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైస్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలు, అంబేద్కర్ కళ్యాణ మండపం, ఎన్.వి.పి (పూర్ణ మార్కెట్), రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 22-02-2024 న ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొన వలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

ఏయూను సందర్శించిన ఎన్ఓఏఏ చీఫ్ సైంటిస్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఓఏఏ) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ విజయ్ తల్లా ప్రగడ సందర్శించారు. ముందుగా దాపరికత ప్రాధాన్యత కలిగిన ఏయూ వాతావరణ శాస్త్ర విభాగాన్ని సందర్శించి, అక్కడ అచార్యులతో కొద్దిసేపు సంభాషించారు. ఏయూ వాతావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధనలు, పరిశోధన వనతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విజయ్ తల్లాప్రగడ మాట్లాడుతూ వర్సిటీ పూర్వవిద్యార్థిగా తాను వర్సిటీ సాధించిన ప్రగతి పట్ల అమితమైన సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నానన్నారు. నవ్య ఆలోచనలతో ఏయూను తీర్చిదిద్దిన విధానం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలోని అత్యున్నత విశ్వవిద్యాలయాలైన ఎంఐటి, హార్వర్డ్ వర్సిటీల తరహాలో ఏయూ అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానన్నారు. ఏయూ ఇప్పటికే ప్రపంచానికి అవసరమైన ఎందరో విలువైన మానవ వనరులను అందించిందన్నారు. తన విజయానికి బలమైన పునాదులు ఏయూలో చదువుకున్న రోజుల్లో పడ్డాయని, దానికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఏయూ నాక్ ఏ ప్లస్‌ప్లస్ గ్రేడ్‌తో 3.74 సిజిపీఏ సాధించడం ఏయూలో సాధిస్తున్న అత్యున్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఏయూలో చదువుకుని ఉన్నత స్థానాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా తిరిగి తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను నేటితరం విద్యార్థులకు అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎదగడానికి అనువైన పరిస్థితులు నేడు ఏయూలో పూర్తిస్థాయిలో ఉన్నాయన్నారు.

ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఏయూ పూర్వవిద్యార్థి డాక్టర్ విజయ్ తల్ల ప్రగడ ను వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఏయూ వాతావరణశాస్త్ర విభాగాధిపతి అచార్య పి.సునీత, రిజిస్ట్రార్ అచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక బలం ఉన్న వారికే ఈసారి గెలుపు

ప్రస్తుత ప్రతిపక్ష ఊహాభ్యర్థులకు చాన్స్ ఉన్నట్టేనా? సిట్టింగ్ ఎమ్మెల్యే గెలుపును ఆపగలిగే దమ్ముందా?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్నికలు సమీపిస్తుండంతో నియోజకవర్గములో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. యలమంచిలిలో నలుగురైదుగురు ఒక దగ్గర చేరితే మూడు పార్టీల అభ్యర్థుల గురించి, ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు గురించి, ప్రస్తుతం ఉన్నట్లుగా టికెట్లు ఇస్తే గెలుపు ఏ విధంగా ఎవరికీ వస్తుంది అనే మాటలే కనిపిస్తున్నాయి. కొంతమంది దగ్గర వినబడే మాటలు మాత్రం వైసీపీ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజుదేనని. అయితే 2019లో వలే మరలా గెలుపు తథ్యమని దానికి గల కారణాలుగా ఆర్థిక బలం ప్రధానమైతే, వైసిపి ప్రభుత్వ గత 2 సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలలో భాగంగా ఎమ్మెల్యే నిత్యం ప్రజలలో తిరగడం కూడా మరో కారణంగా చెప్పవచ్చు. ఈ తరుణంలో ప్రధానంగా వినిపించే మాటలైతే కన్నబాబు రాజును తట్టుకోవడం టిడిపి-జనసేన పొత్తులో భాగంగా ఒకవేళ టీడీపీకి టికెట్ వస్తే ప్రగడ నాగేశ్వరరావు అర్థికంగా అంతగా పటిష్టంగా లేరని, అదే పొత్తులో భాగంగా ఇప్పటికే అనోట ఈనోట వినిపించే మాటలులాగా జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్‌కు టికెట్ వచ్చినా అర్థికంగా కన్నబాబును తట్టుకోవడం సాధ్యం కాదన్నట్టు మాటలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ప్రజల అభిప్రాయాల ప్రకారం ప్రస్తుత ప్రతిపక్షాల నుంచి అర్థికంగాను, నియోజకవర్గములో గల నాలుగు మండలాల ప్రజల్లో ఇప్పటికే గుర్తింపు, పేరు ఉన్న వ్యక్తులు వస్తేనే సిట్టింగ్ ఎమ్మెల్యేను తట్టుకోగలరా అని సందేహం కలుగుతోందని మరికొంత మంది అభిప్రాయం.

ఉద్యోగులు కూడా తనకే ప్రాధాన్యతనిచ్చేలా చాకచక్యంగా వ్యవహరిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే

ప్రభుత్వ ఉద్యోగులు గత 5 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధానంగా జీతాలు కూడా ఒకటో తారీఖుకు ఇవ్వకపోవడంతో పాటూ వారికి రావాల్సిన ఇంక్రిమెంట్లు, డిఎలు, ఎరియర్స్ లాంటి విషయంలో అసంతృప్తిగా ఉన్న వారి జరిగిన అన్యాయాన్ని రానున్న ఎన్నికల్లో ఓటుతో బదులిస్తామనే మాటలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. కానీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు మటుకు వారందరితో చాకచక్యంగా వ్యవహరిస్తూ తనకే వారి ఓట్లన్నీ పడేలా పావులు కదుపుతున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు.

ప్రతిపక్ష అభ్యర్థులపై బాహాటంగానే విమర్శలు

వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు, కార్యాలయాలు, టిడ్కో గృహాల ప్రారంభోత్సవాలకు వచ్చిన వైసీపీ రాష్ట్ర మంత్రులతో నియోజకవర్గ ప్రతిపక్ష నాయకులపై బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

టిడ్కో గృహాల ప్రారంభోత్సవానికి వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి అదిమూలపు సురేష్ బాబుతో యలమంచిలి ప్రజలు తనకే మద్దతిస్తారని ప్రతిపక్ష నాయకులకు ప్రజలలో మైలేజ్ లేదని అప్పుడప్పుడు యలమంచిలికి వచ్చి ప్రెస్ మీట్లలో నాలుగైదు మాటలనేసి వెళ్లితేపరుడం తప్ప ఇక్కడ ప్రజలలో తిరిగిరని, తాను మటుకు ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా ఏదో ఒక కార్యక్రమం ద్వారా ప్రజల్లో తెల్లవారుజామున నుంచే తిరుగుతున్నారని చెప్పారు.

టీడీపీ అన్నా క్యాంటీన్ మూసేయ్యడం కూడా మైనస్ ఏనా?

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిడిపి హాయాంలో పెట్టిన అన్నా క్యాంటీన్‌లను మూసేసారు.

గత రెండు సంవత్సరాలుగా ఎన్నారైల సహాయంతో మున్సిపల్ అధికారులు స్థలం ఇవ్వకపోయినా సరే నియోజకవర్గ కేంద్రమైనా యలమంచిలి టీడీపీ కార్యాలయంకు ఎదురుగా అన్నా క్యాంటీన్‌ను నిర్వహించేవారు. మధ్యాహ్నం అయ్యేటప్పటికి కూలి పనులు చేసుకునే వారు,బిక్షాటకులు కూడా అక్కడకు వచ్చి రూ.5లకే కడుపునిండా భోజనం చేసి చంద్ర బాబు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి మరీ వెళ్లేవారు. మరేమైందో కానీ గత కొన్ని రోజులుగా అన్నాక్యాంటీన్ కూడా నిర్వహించకపోవడం అభ్యర్థి గెలుపుకు పెద్ద మైనస్‌గా ప్రజలు అనుకుంటున్నారు.

చివరిగా చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేను తట్టుకోవాలి అంటే ఆర్థిక బలం, ప్రజా బలం కూడా అవసరమనే చెప్పుకోవచ్చు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు... ప్రిన్సిపాల్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గ నక్కపల్లి మండలం లో నక్కపల్లి అంబేద్కర్ గురుకులం లో 5వ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్ కు ఈనెల 23 లోగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సువర్ణ రత్నకుమారి తెలిపారు అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని పత్రికల ద్వారా తెలిపారు. పూర్తి వివరాలు కొరకు ఈ నంబర్స్ ను సంప్రదించండి 7995601141 లేదా 7901333569.

(మొదటి పేజీ తరువాయిలు)

ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయి అవగాహన తీప్పనిసరి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అదేశాల మేరకు జిల్లాలో పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారుచేసినట్లు చెప్పారు. అలాగే ఎన్నికలకు సంబందించిన ఈవిఎంలు, ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంతో జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, విశాఖ, విజయనగరం, అనకాపల్లి, పాడేరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల జెసీలు, ఏ.ఆర్.ఓలు తదితరులు హాజరయ్యారు.

ఏపీ డీఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదల - పరీక్ష తేదీలివే

టీజీటీ పోస్టులు 1264, పీజీటీ పోస్టులు 215, ప్రిన్సిపల్ పోస్టులు 42 వరకు ఉన్నాయి. ఈ క్రమంలో మంత్రి బొత్స, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సురేష్ కుమార్, విద్యా శాఖ ఉన్నతాధికారులు డీఎస్సీ వెబ్‌సైట్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ 'వెబ్‌సైట్‌లో జిల్లాల వారీగా, మేనేజ్ మెంట్ వారీగా ఖాళీల వివరాలు అందుబాటులో ఉంచారు. నేటి నుంచి 21 వరకు ఆన్ లైన్ లో ఫీజు చెల్లింపుకి అవకాశం కల్పించాం. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఫిబ్రవరి 22 వరకు అవకాశం కల్పించారు.మార్చ్ 5 నుంచి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చ్ 15 నుంచి 30 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. రోజుకు రెండు సెషన్స్ గా పరీక్షలు ఉంటాయి. ముఖ్యమైన పండగలు, ఏపీఎస్సీ పరీక్షలు ఉన్న రోజుల్లో పరీక్షలు ఉండవు. విద్యా శాఖ కమిషనరేట్‌లో ఒక 'హెల్ప్ డెస్క్ ప్రారంభించాం. ఏప్రిల్ 7 న డీఎస్సీ ఫలితాలు విడుదల చేస్తాం' అని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 122 కేంద్రాలలో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. హెల్ప్ డెస్క్ నంబర్- 9500561912 7, 9705655349 కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎవరికైన సందేహాలు ఉంటే ఈ ఫోన్ నెంబర్లకు కాల్ చేసి సందేహాలు నివృతి చేసుకోవచ్చన్నారు. ఈ రోజు లాంచ్ చేసిన డీఎస్సీ వెబ్‌సైట్ లో అన్ని వివరాలు ఉంటాయన్నారు.

ఇంకా మంత్రి బొత్స ఈ విధంగా మాట్లాడారు.. డీఎస్సీ వెబ్‌సైట్ లాంచ్ చేశాం. రెండు జీఓలు విడుదల చేస్తున్నాం. జీఓ 11, జీఓ నంబర్ 12 ని విడుదల చేస్తున్నాం. జీఓ నంబర్ 11 అనేది డీఎస్సీ -24 రిక్రూట్ మెంట్ కి సంచంధించినది. పాఠశాల విద్యా కమిషనర్ ఆధ్వర్యంలో డీఎస్సీ-24 నిర్వహిస్తున్నాం. 2018 డీఎస్సీ నాటి నిబంధనలే ఈ డీఎస్సీకి వర్తిస్తాయి. కంప్యూటర్ ఆధారంగా డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తాం. టెట్ కి 20% వెయిటేజ్, 80% శాతం డీఎస్సీ మార్కులకి వెయిటేజ్ ఉంటుంది. అభ్యర్థులకి గరిష్ట వయస్సు 44 సంవత్సరాలు, రిజర్వ్ కేటగిరి అభ్యర్థులకి అదనంగా మరో అయిదేళ్లు సడలింపు ఉంటుంది. ఈ రోజు నుంచి దరఖాస్తు స్వీకరణ ఉంటుందని వివరించారు. cse.apgov.in వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉంచామని తెలిపారు.

చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంలో కీలక పరిణామం..!

ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. చంద్రబాబు న్యాయవాదుల అభ్యర్థన మేరకు ఈ కేసు విచారణ ఫిబ్రవరి 26వ తేదీకి వాయిదా వేసింది.

స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది.. స్కిల్ కేసులో హైకోర్టు చంద్రబాబుకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ జరపనుంది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌లల ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని సీఐడీ తమ పిటిషన్‌లో పేర్కొంది. అలాగే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కూడా హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని పిటిషన్‌లో తెలిపింది. దీంతో వెంటనే చంద్రబాబు బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును ఏపీ సీఐడీ కోరుతోంది.

కాగా జనవరి 19న విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలుకు సమయం కావాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీంతో ఇరు పక్షాలు తమ వాదనలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తిరిగి ఈ రోజు ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. ఈ సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కొన్ని ఇబ్బందుల కారణంగా హరీష్ సాల్వే ఈ రోజున కోర్టుకు రాలేకపోయారని వివరించారు. మూడు వారాలు వాయిదా వేయాలని అభ్యర్థించారు. దీని పైన స్పందించిన ప్రభుత్వ న్యాయవాది రంజిత్ కుమార్ వీలైనంత త్వరగా డేట్ ఇవ్వాలని కోరారు. దీంతో, రెండు వారాలు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్న ధర్మాసనం తదుపరి విచారణకు ఈ నెల 26వ తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం వెలువరించారు.

అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

సంకల్ప యాత్ర కార్యక్రమాలు విశాఖ నగరంలో జరుపుతున్నామన్నారు. ఆ దిశగా ప్రజలకు అందిస్తున్న 17 నుండి 20 రకాల ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఈ అవగాహన కార్యక్రమాలు జరుపుతూ సంబధిత స్థాళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ స్థాళ్లలో పథకాలు పొందని అర్హులైన లబ్దిదారులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లయితే, ఇక్కడ విచ్చేసిన అధికారులు వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు పథకాలను, ప్రయోజనాలను కల్పించే దిశగా చర్యలు చేపడతారన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వారి ప్రాధాన్యతాలను అందించే దిశగా భారత్ ప్రధాని నరేంద్ర మోదీ నిత్య సంకల్పంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్థాళ్లను సందర్శించి, లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్ లను, విద్యార్థులకు బహుమతులను అందించి కార్యక్రమానికి విచ్చేసిన వారితో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను చేయించారు.

అనంతరం బిజెపి స్టేట్ సెక్రటరీ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ వికసించిన భారత్ దేశం కోసం అభివృద్ధి దిశగా సంకల్పం తీసుకోవాలని, ఇప్పటికే 11 కోట్ల మందికి ఉజ్జ్వల పథకం క్రింద 7 వేల రూపాయల విలువ చేసే ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించామన్నారు.

అనంతరం జివిఎంసి అదనపు కమిషనర్ ఎన్.ఎస్.వర్మ మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందినా దేశంగా సంకల్పమే వికసిత భారత్ యాత్రను ప్రధాన మంత్రి ప్రారంభించారన్నారు. విశాఖ నగరం లో 60 రోజుల నుండి ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. సంకల్ప యాత్రలో కల్పిస్తున్న వివిధ పథకాలు సంబంధించి ఇక్కడ ఏర్పాటు చేసిన స్థాళ్లల్లో పేర్లను నమోదు చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణకు విశాఖ నగరాన్ని పర్యావరణ హిత నగరంగా అభివృద్ధి చేసేందుకు ఎకో బైజాగ్ కార్యక్రమాన్ని సహకారం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, విశాఖపట్నం డిస్ట్రిక్ట్ మలేరియా అండ్ హెల్త్ ఆఫీసర్ డి.జగదీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 13-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
మాఘ మాసం

తిథి	: శు. చవితి రా. 08.29
నక్షత్రం	: ఉత్తరాభాద్ర సా. 06.05
వర్జ్యం	: రా. 05.19 ల 07.00

జగన్ వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర : పురందేశ్వరి

అమరావతి: వైసిపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని ఏపీ భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ పనితీరులో లోపాలను ప్రస్తావించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. విజయవాడ భాజపా కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. సీఎం వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర ఉందని.. వచ్చే ఎన్నికల్లోనూ దొంగ ఓట్లతో లబ్దిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. వైకాపా తమ అభ్యర్థులతో పాటు ఓటర్లను కూడా ఒక చోటు నుంచి మరొక చోటుకు బదిలీ చేస్తోందని ఆరోపించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వీటిని నిలువరించాలని కోరారు. ఈనెల 20 నుంచి 29 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన, నాయకత్వం పట్ల ఆకర్షితులై ఆరు జిల్లాల్లో పారిశ్రామికవేత్తలు, ఇతర పార్టీల నాయకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు. ప్రకాశం, చిత్తూరు జిల్లాల నుంచి ఏలూరు రామచంద్రారెడ్డి, కావూరి వాసు, బినాబత్తిన సుబ్బారావు, భాదర్ పరిసట్టీ, రామచంద్రారెడ్డి తదితరులకు పురందేశ్వరి భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యేల బదిలీ పేరుతో జగన్ కొత్త పథకం : లోకేశ్

శ్రీకాకుళం: ఉత్తరాంధ్రను విజసాయిరెడ్డి, వైవీ సుబ్బా రెడ్డి దోచుకుంటున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. భూ కబ్జాలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. నరసన్న పేటలో తెదేపా శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పి కొత్త బ్రాండ్‌లను తీసుకొచ్చి మద్యం తయారీ, విక్రయం వాళ్లే చేస్తూ జనం డబ్బు లాగేస్తున్నారని మండిపడ్డారు.

"151 సీట్లు గెలిచి జగన్ రాష్ట్రానికి ఏం సాధించారు? ఎమ్మెల్యేల బదిలీ పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. ఒక నియోజకవర్గంలో పనిచేయని వారు మరో నియోజక వర్గంలో పని చేస్తారా? ఎమ్మెల్యేల బదిలీ తీసుకొచ్చినప్పుడే జగన్ ఓటమిని అంగీకరించాడు. దిల్లీలో ఉన్న వైకాపా ఎంపీలు కూడా ఆయనకు బైబై అంటున్నారు. వంద సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ కట్ చేశారు. రాబోయేది తెదేపా-జనసేన ప్రభుత్వం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఉద్యోగం అలస్యమైతే నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు అందజేస్తాం. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కానియం. అవసరమైతే ఆంధ్ర రాష్ట్రమే ఉక్కు పరిశ్రమను కొనగోలు చేస్తుంది. అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారా?" అని లోకేశ్ ప్రశ్నించారు.

శ్రీశ్రీశ్రీ విజయదుర్గా దేవి ఆలయ 22వ మహోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హనుమంతవాక సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ 22వ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు శివాజి పాలెం క్యాంప్ కార్యాలయంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు శ్రీ పంకిశ్వర్ యాదవ్‌కి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈనెల 20వ తేదీ నుంచి 22 తేదీ వరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులుచే అమ్మవారికి 108 కలశములతో క్షీరాభిషేకం, అమ్మవారి పురవీధి ఊరేగింపు, సహస్ర గులాబీ అర్చన, సహస్రనామ పారాయణం, శాక్త దీపారాధన, దుర్గా హోమం, అన్న సమారాధన, పూర్ణహుతి, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవ ఊరేగింపు వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వంశీ గారికి తెలియపరిచారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్ఎస్ఎన్ రాజు, సెక్రటరీ నాగభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ ఎల్ అండ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సీఈవో

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్టణంలోని ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పరిశీలించారు. ఏఆర్వోల శిక్షణ కార్యక్రమం నిమిత్తం సోమవారం విశాఖపట్టణం విచ్చేసిన ఆయన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జునతో కలిసి ఉత్తర నియోజవర్గ పరిధిలోని వసంతబాల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అక్కడ కల్పించిన వసతుల గురించి ఆరా తీశారు. అన్ని చోట్లా వికలాంగులు సులభంగా కేంద్రం లోపలకు చేరుకునేలా అనువుగా ర్యాంపులు ఉండాలని, విద్యుత్తు సొరకర్లు, తాగునీటి వసతి, ప్యాన్లు ఇతర వసతులు లోపకుండా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

వారి వెంట ప్రత్యేక ఉప కలెక్టర్ డి. అఖిల, స్థానిక రెవెన్యూ అధికారులు, బీఎల్వోలు తదితరులు ఉన్నారు.

ఈ నెల 22న ఫ్లై ఓవర్ బ్రిడ్జ్‌ను ప్రారంభిస్తా-ఎమ్మెల్యే

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): గత కొన్ని సంవత్సరాలుగా యలమంచిలి ప్రజల ప్రధాన సమస్యగా ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్‌ను ఈ నెల 22న ప్రారంభిస్తామని యువి రమణమూర్తి రాజు అన్నారు.

సోమవారం నాడు నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి ప్రజలు ఇళ్కడ నుంచి అనకాపల్లి, వైజాగ్ వెళ్ళేటప్పుడు రైల్వే గేట్ ఒక్కోసారి నాలుగైదు ట్రైన్ లకు వేసేయ్యడం సుమారు 30 నుంచి 45 నిమిషాలు పాటు వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్న విషయం తాను స్వయంగా చూసానని గతంలో పనిచేసిన కాంట్రాక్టరుకి రూ.2కోట్లు బకాయి ఉండటంతో పనులు ఆపేసారని తాను 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి సమస్య కనుక్కున్నాని, బకాయి బిల్లు ఇప్పిస్తే పనులు చేస్తానన్నారని ముఖ్యమంత్రితో మాట్లాడి బకాయి బిల్లు విడుదల చేయిస్తే తరువాత 6 నెలల కాలం పాటు మొబైల్ నెంబర్ స్విచ్చాఫ్ చేసేసారన్నారు. తరువాత వేరే కాంట్రాక్టరుతో మాట్లాడి బ్రిడ్జ్ పనులు చేయించడానికి ఒప్పించి, తాను సహాయం చేస్తానని చెప్పానన్నారు.అలాంటి ఇబ్బందులు ఎదుర్కొని ఈ నెల 20కి బ్రిడ్జ్ పనులు పూర్తవుతున్నాయని 22న ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే రాంబిల్లి మండలంలో 150 రోజుల పాటు దీక్షలు చేసి ఎన్ ఎ ఓ బి ని స్తంభింప చేసిన వాడ నర్సాపురం, కొత్తపట్నం గ్రామాల మత్స్యకారుల సమస్యలు విషయంలో జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్టన్ శెట్టి చొరవతో వారి సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేసి రూ. 33 కోట్ల రూపాయల ప్యాకేజిని నేడు వారందరికి సంపిణీ చేయనున్నామన్నారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డుపై పరిమిత లోడ్‌తో వాహనాలు ప్రయాణించాలని అలా కాకుండా లారీలు అధిక లోడ్‌లతో ప్రయాణించడం వలన రోడ్డు పూర్తిగా పాడై అనేక ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది చనిపోవడం కూడా బాధవేసిందని, ఈ నేపథ్యంలో వైవి సుబ్బారెడ్డి ఈ రోడ్డు సమస్యను ప్రధానంగా గుర్తించి శనివారం దెండుకి పిలుస్తున్నామన్నారు. సుమారు నెల రోజుల్లో ఆ రోడ్డు కూడా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బొడెపు గోవింద, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, కో-అప్షన్ దూది నర్సింహమూర్తి, వైసీపీ సీనియర్ నాయకులు రాము, పడాల శ్రీను, పిల్లా త్రినాథ్(డాక్టర్) తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫారాలను త్వరితగతిన పరిష్కరించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అపరిష్కతంగా ఉన్న ఫారంలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఎన్నిక ప్రక్రియపై తాహసీల్దారులు, ఎంపిడి ఓలతో సోమవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం 6, ఫారం 7,8 లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. నిజమైన ఓటర్లను తొలగించలేదని పొలిటికల్ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. 1056 ఫారం 6 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫారం 6 లను చింతపల్లి, జి.మాడుగుల, రంపచోడవరం బూత్ స్థాయి అధికారి లాగిన్ పరిశీలించాలని సూచించారు. ఫారం 7 పాడేరు, రాజమండ్రంగి, ఫారం 8 చింతూరు, మారేడుమిల్లి, వై.రామవరం తాహసీల్దారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. వారం రోజులకు మించి బి.ఎల్.ఓ లాగిన్‌లో పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఎంపిడి ఓలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, పోలింగ్ సిబ్బంది ఎక్కడ ఉండాలో గుర్తించాలని అన్నారు. ఈ ఎన్నికల శిక్షణకు అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని చెప్పారు.

టీడీపీ నియోజకవర్గం స్థాయి సమావేశం : అనిత

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావు పేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో క్రిస్ టౌన్షిప్ వద్ద గల మాజీ ఎమ్మెల్యే అనిత స్వగృహం వద్ద తెలుగు యువత, ఐటీడీపీ, టీ ఎస్ ఎస్ఎఫ్ నియోజకవర్గ స్థాయి సభ్యులతో టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగలపూడి అనిత అంతర్గత సమ వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఎలక్షన్లలో లోకేష్ బాబు శంఖారావం మీటింగ్ లో నియోజకవర్గ స్థాయిలో అనుసరించ వలసిన వ్యూహా ల గురించి చర్చం చడం జరిగింది. యూత, ఐటీడీపీ, టీ ఎస్ ఎస్ ఎఫ్ యువ సభ్యులు ఇచ్చిన సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్ ప్రణాళికల గురించి సభ్యులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరికి ఓటు విలువను గురించి తెలియపరచి, మొదటి సారి ఓటు హక్కు వినియోగిం చుకునే యువతకు ఓటు హక్కు గురించి తెలియపరచాలని సోషల్ మీడియాలో పార్టీ కార్యక్రమాల గురించి విస్తృతమైన ప్రచారం జరపాలని పార్టీ అధికారులతో వచ్చిన తర్వాత నియోజకవర్గస్థాయిలో కేటాయించబడే పదవులలో యువతకు 40 శాతం ప్రాధాన్యత ఇస్తామని ఇన్చార్జిల నియామకం, కమిటీల ఏర్పాటు గురించి దిశా నిర్దేశం లాంటి విషయాలతో పాటు అనేక సమస్యల మీద చర్చించి పరిష్కారాలు, హామీలు ఇవ్వడం జరిగింది. ఈ మీటింగ్ విజయవంతంగా జరగడానికి సహకరిం చిన తెలుగు యువత ఐటీడీపీ, టీఎస్ ఎస్ ఎఫ్ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం నాయకులు కొప్పిశెట్టి వెం కటేష్, కురందాసు నూకరాజు, లాలం కాశీ నాయుడు, జానకి, శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం రైతు

(1) బందరు స్టేజీకు సం. EL-WAT-23-2023, తేది. 07.02.2024

పని పేరు మరియు ప్రదేశం: వాల్టేరు డివిజన్ పరిధి KR బైపు పిక్నిక్‌లో పింగాపూర్ కోలనీ నుంచి బ్రిగాడ వరకు సీలింగుపులు మెరుగుపరచుట.

టెండరు విలువ: ₹ 1,24,46,210.07, బయానా: ₹ 2,12,200/-, పని పూర్తి చేయు కాలం: 9 నెలలు.

(2) బందరు స్టేజీకు సం. EL-WAT-24-2023, తేది. 06.02.2024

పని పేరు మరియు ప్రదేశం: వాల్టేరు డివిజన్ పరిధి KK బైపు పిక్నిక్‌లో కొత్తగా నిర్మించిన సంప్ కింద్రలో వరకు సీలింగుపులు (బ్రిడ్జ్‌ల) మెరుగుపరచుట మరియు బ్యాంకు పనులు.

టెండరు విలువ: ₹ 76,45,396.90, బయానా: ₹ 1,52,900/-, పని పూర్తి చేయు కాలం: 9 నెలలు.

టెండరు మరియు తేదీ & సమయము (టి.పి.ఎం. 1 రోజు) 01.03.2024లో 1500 గంటలకు & (టి.పి.ఎం. 2 కొరకు) 29.02.2024లో 1500 గంటలకు

పూర్తి వివరములు బిడ్డింగు పోర్టల్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎంజినీర్ ఇంజనీరింగ్ (TRD) వాల్టేరు

PR-1078/O/23-24

నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రోత్సాహంతో తనను అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారని మలసాల భరత్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక విజయ రెసిడెన్సీలో అనకాపల్లి నియోజకవర్గ విలేకరుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా అనతి కాలంలోనే నియోజకవర్గ ప్రజలకు పరిచయమయ్యేందుకు పత్రికలు ఎంతో సహకరించాలని అన్నారు. భరత్ అనే నేను వచ్చే ఎన్నికల్లో శాసనసభ్యునిగా పోటీ చేస్తున్నానని, తనకు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు చేరువయ్యారన్నారు. అదేవిధంగా తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైసిపి అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మలసాల భరత్ రాజకీయ నేపథ్యం గల కుటుంబం నుంచి వచ్చారని, స్థానిక నాయకత్వం ప్రజలు కోరుకుంటున్నా నేపథ్యంలో భరత్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. ప్రజలు అత్యధిక మెజారిటీతో ఆయనకు విజయం చేకూర్చాలని కోరారు. ప్రజా సేవ చేయాలనే తపనతో రాజకీయ అరంగేట్రం చేసిన విద్యావంతుడు భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో భరత్ అను గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నూకాంబికా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొణతాల మురళీ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి త్రినివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, సూరిశెట్టి రమణ అప్పా రావు, మలసాల కిషోర్ ఎంపీపీలు గొర్లి సూరిబాబు, కలగ గున్నయ్య నాయుడు, డాక్టర్ రామ్మూర్తి జాజుల రమేష్ కేయం నాయుడు వేగి త్రినాథ బీశెట్టి జగన్ డాక్టర్ బొడ్డేడ లక్ష్మి నరసమ్మ, బొడ్డేడ శివ, దాడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21 జరుగు శంఖరావం సభను జయప్రదం చేయండి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నక్కపల్లి క్రిస్ టౌన్ షిప్ వద్ద గల అనిత స్వగృహం వద్ద విలేకరుల సమావేశంలో అనిత మాట్లాడుతూ మోసపు మాటలు అబద్ధ హామీలతో జగన్ రెడ్డి అధికారం పొంది నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు పూర్తయింది. విధ్వంసానికి, అరాచకం తోడై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు కార్మికులు ఇలా అన్ని వర్గాలు వైసిపి పాలనలో నరకయాతన అనుభవించాయి. అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామాగా గత టిడిపి ప్రభుత్వ పాలన ఉంటే, అంధకారానికి,అరాచకత్వానికి ఉదాహరణగా జగన్ రెడ్డి పాలన సాగింది. బాబు గారు మన భవిష్యత్తు కొరకై ప్రకటించిన "సూపర్ సిక్స్" పథకాలను వివరించడానికి, రాక్షస పాలన అంతమొందించడానికి, ఎన్నికల రణ రంగానికి "శంఖారావాన్ని" పూరించడానికి మన లోకేష్ బాబు పాయకరావుపేట నియోజకవర్గానికి ఈనెల 21వ తారీఖున రాబోతున్నారు.లోకేష్ "శంఖారావం" కార్యక్రమ ఏర్పాటు విశేషాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురందాసు, నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వినోద్, రాజు, గుర్రం రామకృష్ణ, లాలం కాసినాయుడు, జానకి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రిజిష్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలి

విజయనగరం: నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిష్ట్రేషన్లను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఆదేశించారు. ఎన్ఐఐ రిజిష్ట్రేషన్లు, కేస్ట్ సర్వే, ఆడుదాం ఆంధ్రా యువిన నమర్పణ, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, యాప్ డౌన్‌లోడ్, రీసర్వే, స్టాన్ ప్లాంటేషన్, గృహ నిర్మాణం తదితర అంశాలపై వివిధ మండలాల ప్రగతిని సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఎన్ఐఐ రిజిష్ట్రేషన్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని, సర్వర్ సమస్యలు రాకుండా ఉదయాన్నే రిజిష్ట్రేషన్లు నిర్వహించాలని సూచించారు. సచివాలయాలు లేని చిన్నచిన్న గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు ద్వారా రిజిష్టరేషన్లు చేయించాలన్నారు. రీ సర్వే కి సంబంధించి తాశిల్దార్లు తమకు వచ్చిన దరఖాస్తులను ఒక్కరోజులోనే క్లియర్ చేయాలన్నారు. సర్వే రాళ్లు పాతే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్ జాబితాలో చేర్పులు, మార్పులు కోసం వచ్చే దరఖాస్తులను పీలైనంత త్వరగా పరిష్కరించాలని, ముఖ్యంగా రోజుల తరబడి ఉండిపోయిన పెండింగ్ దరఖాస్తులపై దృష్టి పెట్టాలని సూచించారు. తొలగింపులకు సంబంధించిన ధరఖాస్తులను జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ఎన్నికల కమషన్ నుంచి అనుమతి పొందాల్సి ఉందని స్పష్టం చేశారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు సంబంధించి తక్షణమే యుసిలను పంపించాలని ఆదేశించారు. గృహనిర్మాణ కార్యక్రమంలో భాగంగా మెగా కంప్లీషన్ డ్రైవ్ లక్ష్యాన్ని చేరుకొనేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆధ్వాన్నులు ఇస్తున్నప్పటికీ, గృహనిర్మాణ స్థితుల్లో మార్పులు రావడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, లబ్దిదారులను చైతన్య పరిచి, ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని జెసి సూచించారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ పి.బాలాజి, డిఆర్‌డిఏ పిడి ఎ.కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడి మధాకరరావు, సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ నిర్మలాదేవి, సర్వే ఎడి త్రినాథరావు, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఉమాశంకర్, ఎసిడిఎస్ పిడి శాంతకుమారి, ఎపిఎంఐపి పిడి లక్ష్మి నారాయణ, వివిధ ప్రాంతాలనుంచి ఆర్‌డిఓలు, ఇఆర్‌ఓలు, మండల ప్రత్యే కాధికారులు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి రామకృష్ణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల మృతి చెందిన గ్యాస్ డీలర్ భోగాది రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పరామర్శించారు. నరసింగరావుపేట లోని మూర్తి స్వగృహంలో మాజీ మంత్రి రామకృష్ణ గ్యాస్ మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నో ఏళ్లగా అనకాపల్లిలో వ్యాపార పరంగా గ్యాస్ మూర్తి స్థిరపడ్డారని, అనకాపల్లి పట్టణ ప్రజలకే కాక గ్రామీణ ప్రజలకు కూడా గ్యాస్ మూర్తి అంటే తెలియని వారు ఉండరని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ కౌన్సిలర్ పలకా రాము, వెంపరాల శర్మ, యడ్ల తినాద్, తాడి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్. వై.కే సలహా మండలి సభ్యుడు

పాడేరు, (విశాఖ సమాచారమ్): సోమవారం ఇటీవల ఎన్.వై.కే.ఎస్ (నెహ్రూ యువ కేంద్రం) జిల్లా సలహా మండలి సభ్యులుగా కేంద్ర ప్రభుత్వంచే నియమింకులైన బీజేపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, సోమవారం నెహ్రూ యువ కేంద్రం జిల్లా సలహా మండలి కమిటీ చైర్మన్ బిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా యువతకు విద్యా, సంస్కృతి పరిరక్షణ, సామాజిక సేవా వంటి అంశాల పై అవగాహన కల్పించాలని మత్స్య కొండ బాబుకు కలెక్టర్ పలు సూచనలు చేసి, నూతన బాధ్యతలు స్వీకరించి నందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మౌర్వా సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ నందోలి శివ కృష్ణ పాల్గొన్నారు.

భారతరత్న పివి నర్సింహరావు ఆదర్శప్రాయులు : ఎమ్మెల్యే

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న ఏకైక వ్యక్తి నరసింహరావు అని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించిన సందర్భంగా సోమవారం శ్రీ గాయత్రి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో యలమంచిలి పివి కాంప్లెక్స్ వద్ద గల ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మలు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పీ. వి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మొదటి దక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడని పివి నర్సింహరావు అని అలాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడెపు గోవింద, మున్సిపల్ వైస్ చైర్మన్లు జెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, సచివాలయాల కన్వీనర్ కట్రి శివ, గాయత్రి సేవా ట్రస్ట్ అధ్యక్షులు సి.హెచ్ సోమేశ్వరరావు, కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి, గోసాల అధ్యక్షులు పట్టాభి రామయ్య, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

మీ గుండె చప్పుడు ఇలా ఉంటే మీ ఆరోగ్యం ప్రమాదంలో పడినట్లే

ఫిట్‌నెస్ ట్రాకర్‌లో మీ హృదయ స్పందన కేవలం సంఖ్య మాత్రమే అని అనుకుంటున్నారా? ఈ సాధారణ గణాంకం నిజానికి మీ మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం శక్తివంతమైన వనరు. పాట యొక్క టెంపో దాని మానసిక స్థితిని ప్రతిబింబించినట్లే, మీ హృదయ స్పందన రేటు మీ శరీరం యొక్క అంతర్గత పనితీరు గురించి రహస్యాలను చెబుతుంది.

కానీ ఈ సమాచారం అర్థం ఏమిటి? వేగవంతమైన హృదయ స్పందన ప్రమాదాన్ని సూచిస్తుందా లేదా నెమ్మదిగా హృదయ స్పందన ఆరోగ్యంగా ఉందా?

ఆరోగ్యకరమైన హృదయ స్పందన రేటు వయస్సు, ఫిట్‌నెస్ స్థాయి మరియు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా మారుతూ ఉంటుంది. "నిమిషానికి 60-100 బీట్స్ (బిపిఎమ్) పెద్దలకు సాధారణ మార్గ దర్శకం అయినప్పటికీ, అథ్లెట్లు వారి మరింత సమర్థవంతమైన హృదయనాళ వ్యవస్థల కారణంగా తక్కువ విశ్రాంతి హృదయ స్పందన రేటును కలిగి ఉండవచ్చు."

అయినప్పటికీ, ప్రతి వ్యక్తి యొక్క హృదయ స్పందన ప్రత్యేకంగా ఉంటుంది కాబట్టి, ఆరోగ్య సంరక్షణ నిపుణుల నుండి వ్యక్తిగత సలహా ముఖ్యమైనదని అతను హెచ్చరించాడు.

హృదయాన్ని కదిలించే కథ : సంఖ్యలకు మించి, మీ హృదయ స్పందన మీ అంతర్గత పనితీరు గురించి కథనాలను చెబుతుంది. పూణేలోని రూబీ హాల్ క్లినిక్‌లోని కార్డియాలజిస్ట్ డాక్టర్ అభిజిత్ కటారే, అసాధారణంగా ఎక్కువ లేదా తక్కువ హృదయ స్పందన రేటు సంభావ్య ఆరోగ్య సమస్యలను సూచిస్తుందని వివరించారు.

"నిరంతరంగా ఎక్కువగా ఉండే హృదయ స్పందన ఒత్తిడి, ఆందోళన లేదా హృదయ సంబంధ సమస్యలను సూచిస్తుంది, అయితే చాలా తక్కువ రేటు బ్రాడీకార్డియాను సూచించవచ్చు, ఇక్కడ గుండె ప్రభావవంతంగా పంప్ చేయడానికి కష్టపడుతుంది. శారీరక శ్రమ సమయంలో మీ హృదయ స్పందన రేటును పర్యవేక్షించడం మీ హృదయ దృఢత్వంపై అదనపు అంతర్దృష్టులను అందిస్తుంది. మొత్తం ఆరోగ్యం." అతను చెప్పాడు.

మాస్టర్ కండక్టర్: ఇది మీ హృదయనాళ వ్యవస్థ పనితీరును ప్రతిబింబిస్తుంది, ముఖ్యమైన అవయవాలు మరియు కణజాలాలకు ఆక్సిజన్ అధికంగా ఉండే రక్తం సరఫరాను నేరుగా ప్రభావితం చేస్తుంది. సమతుల్య విశ్రాంతి హృదయ స్పందన మీ శరీరం అంతటా మృదువైన పనితీరు మరియు శ్రేయస్సును నిర్వహిస్తుంది. మీ హృదయ స్పందన రేటును క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వలన మీరు ఫిట్‌నెస్ స్థాయిలను పర్యవేక్షించవచ్చు మరియు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

అంతర్లీన వైద్య పరిస్థితులు: హృదయ స్పందన రేటు క్లినికల్ ప్రయోగశాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, అరిథ్మియా వంటి ప్రాణాంతక పరిస్థితులను గుర్తించడంలో సహాయపడుతుంది. ఈ ముఖ్యమైన సంకేతాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, మీరు మీ గుండె ఆరోగ్యాన్ని పెంచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఒత్తిడి నిర్వహణ వంటి జీవనశైలి ఎంపికలను చేయవచ్చు. సరైన శారీరక పనితీరు కోసం హృదయ స్పందన రేటు బాగా నియంత్రించబడుతుందని గుర్తుంచుకోండి మరియు హృదయనాళ సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

మీ గుండె చప్పుడు ద్వారా ఆరోగ్యాన్ని కొలవవచ్చు: మీ సాధారణ హృదయ స్పందన పరిధిని అర్థం చేసుకోవడం మరియు ఏవైనా ముఖ్యమైన మార్పుల గురించి తెలుసుకోవడం వలన మీరు వెల్నెస్ వైపు అడుగులు వేయవచ్చు. మీ హృదయ స్పందనపై శ్రద్ధ వహించండి, దాని లయను గమనించండి మరియు ఏవైనా స్థిరమైన అసాధారణ మార్పులు ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

అల్లం టీ రోజూ తాగితే అద్భుత ప్రయోజనాలు

మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫోలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది.

జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

నెలసరి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది.

వికారం, వాంతులు తగ్గిస్తుంది అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు కడుపును శాంతపరచి చంచలమైన భావాలను తగ్గిస్తుంది.

బరువు కంట్రోల్‌లో ఉంటుంది అల్లం టీ తరచు తీసుకుంటే బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తాయి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచు కోవాలనుకునేవారు అల్లం టీ ఖచ్చితంగా తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

రక్త ప్రసరణ మెరుగుపడుతుంది అల్లంలో రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తాన్ని గడ్డకట్టడాన్ని నిరోధించడానికి సహాయపడతాయి. శరీరంలో రక్త ప్రసరణ మెరుగ్గా జరిగితే గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

మెదడుకు మంచిది అల్లం టీలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడానికి సహాయపడతాయి. ఇది అభిజ్ఞా క్షీణత, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి న్యూరో డెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

శ్వాసకోశ ఆరోగ్యానికి మేలు చేస్తుంది అల్లం టీలోని వార్మింగ్ లక్షణాలు దగ్గు, గొంతు నొప్పి, రద్దీ వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి తోడ్పడతాయి. ఇది శ్వాసనాళాలలోని శ్లేష్మాన్ని తొలగిస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జలుబు, ఫ్లూ లక్షణాల నుంచి ఉపశమనం ఇవ్వడానికి తోడ్పడుతుంది.

క్యాన్సర్ నిరోధక లక్షణాలు అల్లంలోని సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి తోడ్పడతాయి. అండాశయాలు, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో సహా కొన్ని రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

మనం తీసుకునే ఆహారంతోనూ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది



క్యాన్సర్ ఈ పేరు వింటేనే ఏదో భయంగా ఉంటుంది. ఇది ప్రాణాంతక వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మరణాలకు రెండవ ప్రధాన కారణం క్యాన్సర్. నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మందికి పైగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. భారత్‌లో 2021 నాటికి 2.67 కోట్ల మంది క్యాన్సర్ బాధితులు ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. వీరి సంఖ్య 2025 నాటికి 2.98 కోట్లకు చేరుకుంటుందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) అంచనా వేస్తోంది. జన్యుపరమైన కారణాలు, వంశపారంపర్యంగా, స్మోకింగ్, మద్యపానం కారణంగా క్యాన్సర్ వస్తుందని అనుకుంటారు. అయితే మూడింట రెండొంతుల క్యాన్సర్లు మన చెడు ఆహారపు అలవాట్లు, పరిసరాల ప్రభావాల కారణంగానే వస్తాయని నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్ మహమ్మారిని నివారించడానికి మనం తీసుకునే డైట్ కూడా కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్‌కు చెక్ పెట్టడానికి మన డైట్ ఎలాంటి ముఖ్య పాత్ర పోషిస్తుందో చూద్దాం.

యాంటీఆక్సిడెంట్ రిచ్ డైట్ మన డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకుంటే మన శరీరానికి అధిక స్థాయిలో యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను ఆక్సీకరణ నష్టం నుంచి రక్షిస్తాయి, ఫ్రీరాడికల్స్ నుంచి కాపాడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి, ఫ్రీరాడికల్స్ క్యాన్సర్ అభివృద్ధికి దోహద పదకాలు. క్యాన్సర్ రిస్క్‌ను తగ్గించడానికి యాంటీ ఆక్సిడెంట్ రిచ్ డైట్ సహాయపడుతుంది.

తగినంత ఫైబర్ తీసుకోండి తృణధాన్యాలు, చిక్కుళ్ళు, పండ్లు, కూరగాయలు వంటి ఆహార పదార్థాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది, ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడతాయి.

రెడ్ మీట్ తక్కువగా తీసుకోండి రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్, ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సహా కొన్ని క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీ డైట్‌లో పౌల్ట్రీ, మొక్కల ఆధారిత ప్రొటీన్లు వంటి లీన్ ప్రొటీన్ మూలాలను తీసుకుంటే క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

ఆల్కహాల్ ఎక్కువ వద్దు ఆల్కహాల్ ఎక్కువగా తీసుకుంటే బ్రెస్ట్, కొలొరెక్టల్, లివర్, నోటి క్యాన్సర్‌లతో పాటు అనేక రకాల క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది. ఆల్కహాల్ తీసుకోవడం తగ్గించడం, పూర్తిగా దూరం పెట్టడం వంటివి క్యాన్సర్ వచ్చే ముప్పును తగ్గిస్తాయి.

షుగర్ డ్రింక్స్‌కు దూరంగా ఉండండి షుగర్ ఎక్కువ ఉన్న సోడా, కూల్ డ్రింక్స్, ప్యాకెట్ ఫ్రూట్ జ్యూస్‌లు ఎక్కువగా తాగితే బరువు పెరుగుతారు. ఇవి ఊబకాయంతో సంబంధం ఉన్న రొమ్ము, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ల ముప్పును పెంచుతాయి. మీరు షుగర్ డ్రింక్స్‌కు బదులుగా నీళ్లు, హెర్బల్ టీలు తాగండి.

హెల్తీ వెయిట్ మెయింటేన్ చేయండి అధిక బరువు బ్రెస్ట్, కొలొరెక్టల్, ఎండోమెట్రియల్, కిడ్నీ, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌లతో సహా అనేక రకాల క్యాన్సర్‌ల ముప్పును పెంచుతుంది. సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం వ్యాయామం చేయడం వంటివి బరువును కంట్రోల్ ఉంచడానికి సహాయ పడతాయి. తద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది.

క్రూసిఫరస్ కూరగాయల తీసుకోండి బ్రోకలీ, క్యాలీఫ్లవర్, క్యాబేజీ, కాలే, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి క్రూసిఫెరస్ కూరగాయల్లోని సమ్మేళనాలు క్యాన్సర్ కణాలతో పోరాడతాయి. వీటిలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. క్రూసిఫరస్ కూరగాయల్లో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయి.

ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి సాల్మన్, ట్యూనా, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లలో ఒమేగా - ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి బ్రెస్ట్, కొలొరెక్టల్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

విటమిన్ డి తగినంతగా తీసుకోండి రోగనిరోధక పనితీరు మెరుగుపరచడానికి విటమిన్ డి కీలక పాత్ర పోషిస్తుంది, దీనిలో క్యాన్సర్ వ్యతిరేక ప్రభావాలు ఉంటాయి. శరీరానికి సరిపడా విటమిన్ డి పొందడం వల్ల బ్రెస్ట్, కొలొరెక్టల్ క్యాన్సర్ సహా కొన్ని రకాల క్యాన్సల ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గించవచ్చు.

చలికాలంలో రోజుకు ఎన్ని లీటర్ల నీళ్లు తాగాలి?

ప్రతి సీజన్‌లో మనం సరైన పరిమాణంలో నీటిని తాగాలి. ఎందుకంటే శరీర నిర్వహణకు నీరు మనకు చాలా అవసరం. నీరు మన శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. దీని వల్ల శరీరంలో నీటి కొరత ఉండదు. అయితే, చలికాలంలో మనం ఎన్ని లీటర్ల నీరు తాగాలి? అనే సందేహం కూడా ఉంటుంది. చలికాలంలో చలి కారణంగా తక్కువ నీరు తాగుతారు. కానీ శరీరంలో నీటి కొరత లేకుండా మనం రోజుకు 4-5 లీటర్లు అంటే 8-10 గ్లాసుల నీరు తాగాలి.

శీతాకాలంలో చలి తీవ్రత కారణంగా చాలా మంది నీళ్లు తాగలంటే భయపడుతుంటారు. దాంతో శరీరానికి కావాల్సిన అవసరం మేరకు నీటిని తీసుకోరు. శరీరంలో తగిన స్థాయిలో నీరు లేకపోతే చర్మం పొడిబారుతుంది. అలాగే, నీళ్లు తక్కువగా తాగడం వల్ల పెదాలు పొడిబారడం జరుగుతుంది. దీంతో పెదవులపై పగుళ్లు ఏర్పడుతుంటాయి. కొన్ని కొన్ని సార్లు పగిలిన పెదవుల నుంచి రక్తం కూడా వస్తుంది. తక్కువ నీరు తాగడం వల్ల బరువు పెరిగే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి బరువు అదుపులో ఉండేలా ఎప్పుడూ కావాల్సినంత నీటిని తాగాలి. అంతేకాదు నీళ్లు తక్కువగా తాగడం వల్ల ముఖంలో మెరుపు తగ్గడంతో పాటు ముఖంపై మచ్చలు, ముడతలు ఏర్పడతాయి. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే తగిన మోతాదులో నీరు తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

తగినంత నీరు తాగకపోవడం వల్ల శరీరానికి కావాల్సినంతగా శక్తి అందదు. దీంతో మీకు చాలా బలహీనంగా అనిపిస్తుంది. తగినంత నీరు తాగకపోవటం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. నీళ్లు తక్కువగా తాగేవాళ్ల శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. దీని కారణంగా ఆ వ్యక్తి తరచుగా వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. చలికాలంలో, చల్లటి నీటితో పోల్చితే గోరువెచ్చని నీటిని తాగడం వల్ల అదనపు ప్రయోజనాలను పొందవచ్చు. కాబట్టి మీరు ఎల్లప్పుడూ తగినంత మొత్తంలో నీరు తాగాలని సూచిస్తున్నారు.

కూల్ డ్రింక్ తాగడం వల్ల ఇన్ని సమస్యలా

స్నేహితులతో టైం పాస్ కోసమో, తినడి అరిగించు కోవడం కోసమో చాలామంది కూల్ డ్రింక్స్ తాగుతున్నారు. కొందరికి సందర్భం ఏదైనా మెల్లగా కూల్ డ్రింక్ కడుపులో పడితే ఆ హాయే వేరు. కానీ శీతల పానీయమే కదా అని అదే పనిగా ఎక్కువగా తాగితే కొంప ముంచుతుంది. వీటిని ఎక్కువగా తాగటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్తున్నారు.

చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు కూల్ డ్రింక్స్ చాలా ఎక్కువగా తాగుతూ ఉంటారు. దాహం తీరుతుందని చల్లగా ఉండే శీతల పానీయాన్ని గటగట తాగేస్తారు. ఇంటికి అతిథులు వచ్చినా, టూర్లకు వెళ్లినా కూల్ డ్రింక్స్ ఖచ్చితంగా ఉండాల్సిందే. చూడటానికి రకరకాల రంగుల్లో చల్లగా ఉంటాయి కూల్ డ్రింక్స్. ఇటీవల రోజుల్లో వీటిని తాగే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వేసవి వస్తే చాలు శీతలపానీయాలు ఇంకా ఎక్కువగా గ్రాసుతున్నారు. కానీ కూల్ డ్రింక్స్‌ను అదే పనిగా తాగటం వలన లేనిపోని రోగాన్ని కొని తెచ్చుకున్నట్టే అంటున్నారు డాక్టర్లు.

అతిగా కూల్ డ్రింక్స్ తాగటం వలన దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. శీతల పానీయాలు లేదా సోడా డ్రింక్స్ వంటి స్వీట్ టేస్ట్ పానీయాలు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదంటున్నారు. కూల్ డ్రింక్స్ తాగి సంతృప్తి చెందినప్పటికీ ఈ పానీయాలు ప్రాణాంతక వ్యాధులను పెంచుతాయి. ఇటువంటి పానీయాలను సేవిస్తే మహిళలకు మరింత ప్రమాదం అంటున్నారు. శీతల పానీయాలు సేవిస్తే బరుగు పెరుగుతామని చాలామంది మహిళలు భావిస్తారు. బరువు మాత్రమే కాదు సోడా పానీయాలు కాలేయం, క్యాన్సర్‌తో పాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. కొన్నిసార్లు పిజ్జా, బిర్యానీ, బర్గర్లతో శీతల పానీయాలు విచ్చలవిడిగా తాగేస్తూ ఉంటాం. ఇవి కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు.

వాకింగ్ చేసేటప్పుడు ఇలాంటి తప్పుల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ

మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాకింగ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా మార్నింగ్ వాక్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మార్నింగ్ వాకింగ్ వల్ల వృద్ధాప్య వ్యాధులను సులభంగా నయం చేసుకోవచ్చు. వాక్ చేయడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడం నుండి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం వరకు మార్నింగ్ వాక్ మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, మార్నింగ్ వాక్‌లో మనం చేసే కొన్ని పొరపాట్లు మన ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

మార్నింగ్ వాక్: మార్నింగ్ వాక్ చేస్తూ మనం చేతులు ముడుచుకుని నడవకూడదు. చాలా మంది ఈ తప్పులు చేస్తుంటారు. నడుస్తున్నప్పుడు మన చేతులను చాలా తేలికగా కదిలించాలి.

శరీర భంగిమ: వాకింగ్‌లో మనం ఎప్పుడూ నెమ్మదిగా నడవకూడదు. అంతేకాదు ఎలాంటి జిగ్‌జాగ్ పద్ధతిలో కూడా కదలకూడదని గుర్తుంచుకోవాలి. ఇలా చేయడం వల్ల మన శరీర భంగిమ పాడైపోతుంది. అందుకే వాకింగ్ చేస్తున్నప్పుడు, మన నడక వేగాన్ని పెంచుతూ కదలాలి. అంతే కాదు, నిటారైన శరీర భంగిమ ఈ సందర్భంలో సహాయ పడుతుందని కూడా గుర్తుంచుకోవాలి.

హైడ్రేషన్: సాధారణంగా మనలో చాలామంది తగినంత నీరు తాగరు. అయితే, నడిచేటప్పుడు ప్రతి 15 నిమిషాలకు దాహం వేస్తుంది. కాబట్టి మనం తగినంత మొత్తంలో నీరు తాగాలి. మీ శరీరం ఎంత హైడ్రేట్‌గా ఉంటే మీ ఆరోగ్యం అంత మెరుగ్గా ఉంటుంది.

షూస్ ఎంపిక: ముందే చెప్పినట్లుగా, మార్నింగ్ వాక్ వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. రోజువారీ వాకింగ్ మీ శరీరాన్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. అయితే, మీరు నడుస్తున్నప్పుడు సరైన షూస్ ధరించకపోతే అది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది.

గాలి నాణ్యత: ఆస్తమా రోగులు చల్లని వాతావరణంలో లేదా కలుషితమైన గాలి వాతావరణంలో మార్నింగ్ వాక్ చేయకూడదు. ఇది మీ ఆరోగ్యానికి మంచి కంటే ఎక్కువ హాని కలిగిస్తుంది.

మార్నింగ్ వాక్ అనేది శారీరక దృఢత్వానికి మాత్రమే కాదు, మానసిక ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం. మార్నింగ్ వాక్ చేయడం వల్ల శరీరం రోజంతా చురుగ్గా, శక్తివంతంగా ఉంటుంది.

సమస్తమునకు జీవాధారుడని తెలియజేయు పండగే గుడారాలు పండుగ అంటున్న అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆనందపురం మండలం పరిధిలో గల స్వస్థత నీడ దేవుని మందిరం వారు గుడారాల పండుగకు సంస్థ అధినేత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.

పండుగకు విచ్చేసిన అవంతికి స్థానిక దైవ సేవకులు ఘనమైన స్వాగతం పలికి ప్రార్థనలు చేయగా దైవాశీస్సులు తీసుకున్నారు.

అనంతరం అవంతి మాట్లాడుతూ క్రైస్తవ సోదరీ, సహోదరులకు ప్రభువైన యేసు క్రీస్తు నామములో శుభములు దైవత్వంలో నాకు మతాలకు అతీతుడుడు అని, దైవ సేవలకు ఆహ్వానం మేరకు మందిరంలో ఈ గుడారాలు పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, గుడారాలు పండుగనే "పర్వశాలల పండుగ" అని కూడా అంటారని ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. ఈజిప్టు దేశములో బానిసలుగా బ్రతుకుతున్న తన ప్రజలను బానిసత్వము నుండి విడిపించి, కానాను దేశమునకు పోవు మార్గమంతటి లో వారిని రక్షించి, వారు పగలు రాత్రి ఎటువంటి ఇబ్బంది లేకుండా నివాసము చేయుటకు దేవుడు ఏర్పరచిన మార్గము ఈ పర్వశాలలు. ఆ ప్రజలు దేవుడు చేసిన ఈ గొప్ప మేలును ఎప్పటికీ గుర్తు చేసుకోవాలని దేవుడు ఆశించి ఈ పండుగను చేయాలని వారికి దేవుని గ్రంథమైన పరిశుద్ధ గ్రంథములో మోషే ద్వారా నాడు ఆజ్ఞ ఇవ్వడం జరిగింది అని, ఈ గుడారాలు పండుగ ముఖ్య ఉద్దేశం యెహోవాయే సమస్తమునకు జీవాధారుడని తెలియజేయడం కనుక ప్రతీ ఒక్కరు పరిశుద్ధమైన జీవితం జీవిస్తూ నిత్యం జీవ గ్రంథం పాటిస్తూ దేవునిలో ఎదగాలని, ఏసుక్రీస్తు బోధనలు లో అతి ముఖ్యమైన ప్రేమ కరుణ జాలి క్షమాపణ గుణాలు కలిగి ఉండాలని మాట్లాడారు.

ఈ గుడారాల పండుగలో వివిధ క్రైస్తవ సంఘాలు, దైవ సేవకులు, మతాధిపతులు, సంఘ విశ్వాసులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

బాధితులకు రూ. 66,000ల సాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద రోగుల కుటుంబాలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలుస్తున్నారు. ప్రజా సేవలో భాగంగా సోమవారం వివిధ వార్డుల్లో 13 మంది రోగులకు ఇంటికి నేరుగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ వెళ్లి రూ.66 వేలును అందజేసి భరోసా కల్పించారు. కష్టమంటే కాల్ చేయండి అంటూ బాధిత కుటుంబాలకు ధైర్యం నింపారు. ఎమ్మెల్యే వాసుపల్లి నిరంతరం ప్రజాసేవలో భాగంగా 27వవార్డ్‌లో కుమ్మరివీధి రెడ్డి కులంకి చెందిన వైసీపీ కార్యకర్త జీరు వెంకట లక్ష్మికి ఇద్దరు అబ్బాయిలు ప్రమాదవశాత్తు పూర్ణ సాయి రెడ్డి, 30సం" ఒకరు మరణించగా మరొకరు భాను రెడ్డి, 28సం"కు చావు బతుకుల మధ్య కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో వైద్యం జరుగుతుంది. ఆ కుటుంబాన్ని ఓదార్చి పదివేల రూపాయలు అందజేశారు. 35వ వార్డ్ వేలంపేట పద్మశాలి కులంకి చెందిన తెడ్లపు రాజులమ్మ (79), 35వ వార్డ్ పెంకి వీధి శెట్టిబలిజ కులంకి చెందిన చెల్లిబోయిన అక్కమ్మ (70), 35వ వార్డ్ పండా వీధి వెలమ కులంకి చెందిన మజ్జి అప్పలకొండ (70), 32వ వార్డ్ నేరెళ్ల కోనేరు ఎస్సీ మాల కులం కి చెందిన గెడలా సంజయ్ కుమార్ (48), 33వవార్డ్ అమ్మవారి వీధి శెట్టిబలిజ కులంకి చెందిన అండిబోయిన కుమారి (36), 29వవార్డ్ రామజోగిపేట ఎస్సీ రెల్లి కులంకి చెందిన అకుల దాండేశ్వరి(45), 30వవార్డ్ దండూబాజార్ విశ్వబ్రాహ్మణ కులంకి చెందిన వెంకటరావు పిర్రి(52), 30వ వార్డ్ కొత్తజాలరిపేట వాడబలిజ కులంకి చెందిన వరిపల్లి ధనలక్ష్మి (60)లను నేరుగా ఇంటి వద్ద కలిసి పరామర్శించారు.

35వార్డ్ పండా వీధికి చెందిన బూత్ ప్రెసిడెంట్ చిన్ని తండ్రి పిల్లి నూకరాజు (66)లను కలిసి రూ.5000 చొప్పున అలాగే 27 వార్డ్ అశోక్ నగర్ ఎస్.సి మాదిగ కులంకి చెందిన ఈతలపాక శంకర్ రావు (52), అశోక్ నగర్ ఎస్సీ మాలకులంకి చెందిన యల్లాబల్లి జ్యోతి (63), చెరో 3వేలు చొప్పున మొత్తం 13మందికి 66వేలు ఎమ్మెల్యే వాసుపల్లి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ & జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్క ఓటూ కీలకమే

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైసీపీ శ్రేణులు అంతా కలిసి కట్టుగా ప్రతీ బూత్ స్థాయిలోను అధిక్యమే లక్ష్యంగా పనిచేద్దాం అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. ప్రజలందరి నాయకులు వైయస్ జగన్ని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం అన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం మండలం, జమ్మిడివలస పంచాయతీ పరిధిలో గల 102, 103, 104 పోలింగ్ బూత్‌ల పరిధిలో గల ఆయా గ్రామాలు జమ్మిడివలస, వీరభద్రపురం మరియు అంటివలస గ్రామాలలో గల వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు అందరితో కలిసి నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు మన అందరికీ చలా కీలకం కానుంది అని, ఈ ఐదేళ్ళ సుపరిపాలన సీఎం వైయస్ జగన్ అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలు ప్రతీ ఒకరికీ చేరడం జరిగినది అని, ఇదే విధంగా భవిష్యత్‌లో కూడా కొనసాగాలి అంటే మళ్లీ మన జగనన్న ప్రభుత్వం వచ్చి తీరాలని, అందుకు ప్రజలు అందరూ కూడా మద్దతుగా నిలవాలని కోరుతూ వచ్చే ఎన్నికలలో ప్రతీ ఒక్క ఓటు కూడా కీలకం కానుంది కనుక మనం ఎక్కడా కూడా అలసత్వంగా ఉండకూడదు అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతీ ఒక్క పోలింగ్ బూత్ స్థాయిలో కూడా మన వారు అందరూ కూడా ప్రజలతో మమేకమై పార్టీతో అనుసంధానం చేస్తూ వైయస్ జగన్‌కి మద్దతుగా నిలిచేలా చూడాలి అని, అందుకు మీరంతా కూడా నిరంతరంగా గ్రామాలలో గల ప్రజలతో మమేకమై ఉండాలి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, స్థానిక సర్పంచ్‌లు యాల్ల ఈశ్వర ప్రతాప్, గొర్లి రాజు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వి గురు రాజు, స్థానిక నాయకులు గునూపురు నల్లం నాయుడు, దత్త సద్దురు, కర్రి సింహాచలం, త్రినాథ, అల్లు అప్పల నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్‌మెంట్ పీస్‌లతో మిళితమైన అధునాతన స్టైల్

మెన్ ఆఫ్ ప్లాటినమ్ 2024 లుక్‌బుక్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆఫీస్‌లకు తిరిగి రావడమనేది సామాజిక సమావేశాల పునరుద్ధరణతో సమానంగా ఉంటుంది కాబట్టి, పురుషులు తమ శైలిని పెంచుకోవడానికి, తమదైన శాశ్వతమైన ముద్ర వేయడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి లేదు. ఇది సంవత్సరంలో మొదటి సెలవులైనా, కార్పొరేట్ ఈవెంట్ అయినా లేదా స్నేహితులు, కుటుంబ సభ్యులతో సమావేశమైనా, ఈ కొత్త ట్రెండ్‌లు మీ రూపాన్ని మరింత మెరుగు పరుస్తాయని వాగ్దానం చేస్తాయి. ప్లాటినమ్ జ్యువెలరీ ఆకర్షణ, అధునాతనతకు గుర్తుగా 2024 పురుషుల ఆభరణాల ట్రెండ్‌లో మిళితమై, తక్కణమే మిమ్మల్ని ప్రత్యేకంగా నిలపటం మాత్రమే కాదు, మీదైన ప్రపంచంలో మిమ్మల్ని ఉంచుతుంది. ఈ కొత్త సంవత్సరం, మీ ఆభరణాలు వ్యక్తిపరమైన, వ్యక్తిగత రంగాలలో మిమ్మల్ని వేరుగా ఉంచే ముగింపుని ఇవ్వనివ్వండి.

మెన్ ఆఫ్ ప్లాటినం నుంచి వచ్చిన తాజా కలెక్షన్ పురుషుల ఆభరణాలలో ప్రపంచ పోకడల నుంచి ప్రేరణ పొందిన నెక్‌వేర్, రిస్ట్‌వేర్ మరియు ఉంగరంలలో వివిధ రకాల ఆభరణాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినం నుంచి ఈ ఆభరణాలు రూపొందించబడినవి. ప్రతి డిజైన్‌ను వివిధ రకాల దుస్తులతో జత చేయవచ్చు, అనేక మార్గాల్లో స్టైల్ చేయవచ్చు.

ఈ ట్రెండ్‌లపై పిజిఐ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ 2024లో, పురుషుల ఆభరణాల పోకడల ప్రకృతి దృశ్యం సాంప్రదాయ హద్దులు దాటి పరిణామం చెందుతోంది, సాధారణ వివాహ బ్యాండ్ లేదా గడియారం పరిమితులకు మించి విస్తరించింది. పురుషులు ఆభరణాలతో సరదాగా ప్రయోగాలు చేస్తుండటంతో, వ్యక్తిత్వాన్ని స్వీకరించే బహుముఖ పీస్‌ల వైపు మేము శక్తివంతమైన పరివర్తనను చూస్తున్నాము. స్లైక్ లేదా సెమి-స్లైక్ డిజైన్‌లను కలిగి ఉన్న ఎక్లెక్టిక్ స్టాకర్ కలెక్షన్ ఇది. ఈ ట్రెండ్ గుండ్రని మణికట్టు రూపాల వైపు డైనమిక్ మార్పును హైలైట్ చేస్తుంది, ఒకే సిగ్నెట్ ఆకర్షణతో ఇది అలంకరించబడింది. ఈ సంవత్సరం మినిమలిజం, అప్రయత్నమైన గాంభీర్యం త్రావ్యమైన సమ్మేళన వేడుక, సమకాలీన పురుషత్వం విభిన్న వ్యక్తీకరణలతో ప్రతిధ్వనించే అలంకారాలకు దారితీసింది" అని అన్నారు

ఈ ట్రెండ్‌లను బుక్‌మార్క్ చేయండి, 2024లో మీ ఆభరణాల కలెక్షన్‌కు జోడించడానికి తప్పనిసరిగా ఉండాల్సిన పీస్‌లను కలిగి ఉండి.

మీదైన వైవిధ్యతను మరింత ముందుకు తీసుకువెళ్లే వ్యక్తిత్వంతో కూడిన ఆభరణాలు

2024లో, ధైర్యం మరియు అధునాతనంగా ఉండటానికి మీకు అవకాశం ఉంది. ఎవరో, ఏదో అంటారనే భయం లేకుండా ప్రయోగాలు చేయడానికి అవకాశం ఉంది. సాధారణంగా మ్యాన్లీ మెటిఫ్‌ల యొక్క పరిమితం చేయబడిన పూల్ మరింత సాధారణ మూలాంశాలు మరియు నమూనాలను చేర్చడానికి విస్తరిస్తుంది. మీరు స్టేట్‌మెంట్ రింగ్‌తో బోల్డ్ స్టేట్‌మెంట్‌ని సృష్టించాలనుకున్నా లేదా ప్లాటినంతో మినిమలిస్టిక్ వైబ్‌ని సృష్టించాలనుకున్నా, 2024 సంవత్సరం మీ ప్రధాన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడమే కాకుండా ఆ రోజు మూడ్‌లో సరదాగా ఉంటుంది!

జర్నలిస్టులతోనే నవ సమాజ ప్రగతి

ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజం కోసం నిరంతరం పాటుపడే జర్నలిస్టులతోనే నవ సమాజ ప్రగతి సాధ్యమని జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. సోమవారం మేయర్ ఛాంబర్‌లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ వర్కింగ్ జర్నలిస్టుల డైరీని హరి వెంకట కుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతి ఏటా వర్కింగ్ జర్నలిస్టుల కోసం రాష్ట్ర కార్యవర్గం ప్రత్యేకంగా డైరీ రూపొందించి అన్ని జిల్లాల ప్రతినిధులకు పంపించడం ఎంతో అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సహకారంతోనే జీవీఎంసీ అనూహ్య ప్రగతి సాధించిందన్నారు. వారి వల్లే తాను కూడా మేయర్‌గా తగిన గుర్తింపు పొందగలిగాను అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి తమ అసోసియేషన్ పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయన్నారు. తాము కూడా తమ పరిధి మేరకు జర్నలిస్టులకు అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు, బ్రాడ్‌కాస్ట్ జిల్లా అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, ఇతర ప్రతినిధులు టి.కృష్ణమూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా 82వ డివిజన్ ఇన్‌చార్జ్ పోలారపు త్రినాథ్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని విజయరామరాజుపేట శ్రీ మరిడిమాంబ ఆలయం వద్దనున్న మాధవ్ సదన్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక 82వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పోలారపు త్రినాథ్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.

బిసి సాధికార రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగామాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, పార్టీజిల్లా మాజీ అధ్యక్షుడు దాడి రత్నాకర్, పీలా శ్రీకాంత్ పాల్గొన్నారు. అందరి సమక్షంలో త్రినాథ జన్మదిన కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా అతిథులు అందరూ మాట్లాడుతూ పోలారపు త్రినాథ్ పార్టీ కష్ట కాలంలో 82 వ డివిజన్ కార్పొరేటర్ పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ఇప్పటికీ కూడా క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మంచి గుర్తింపు వస్తుందని అయ్యన్నపాత్రుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొద్దపు ప్రసాద్, మాధంశెట్టి నీలబాబు, బొడ్డెడ జోగి నాయుడు, కాయల మురళీధర్, కొట్ని బాలాజి, శంకర్ల పద్మలత, సబ్బవరపు గణేష్, ఎల్లంకి సత్తిబాబు, పిట్ల రాజు, దాడి జగన్, సూరే సతీష్, పచ్చి కొర్ల రాము, అకుల నానాజి, శ్రీరామదాసు, తాడి రామకృష్ణ, మళ్ళ శ్రీను, బర్రికాన రాము, పాలిమేర ఆనంద్, బొడ్డేడ దేవయ్య, పీలా లోకేష్, కొయిలాడ గణేష్, ఎర్రంచెట్టి వెంకట్, బెల్లాన శ్రీనివాసరావు, ఎస్. భాను చందర్ (అభి), దొడ్డి రాము, ముప్పిది మణికంఠ, రియాజ్, గణేష్, కిరణ్ , విజయరామరాజుపేట గ్రామ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడదాం

మాట్లాడటం ఒక కళ. అందరూ మాట్లాడతారు. ఏది అనుకుంటే అది మాట్లాడేస్తారు. కాని చక్కగా మాట్లాడటం మనకు వచ్చునా? అందరూ వక్తలు కాకపోయినా, చక్కటి సంబంధాలు నెలకొల్పాలంటే ఎంతో సౌమ్యంగా మాట్లాడాలి. చక్కగా సంభాషించాలి. మాట్లాడకపోతే నష్టమా? ఎంతో నష్టం. నోరు మంచిదైతే ఊరు మంచిది అన్నారు.

మాట్లాడటంలో ఏముంది అని అనుకోవడం పొరపాటు. చక్కగా మాట్లాడటం ఒక కళ. తానొవ్వక ఇతరుల నొప్పించక మాట్లాడాలి. చాతుర్యంగా మాట్లాడాలి. మాట్లాడుతుంటే మళ్ళీ మళ్ళీ వినాలని అనిపించాలి. మంచినే మాట్లాడాలి. చెడు మాట్లాడే అవకాశం రానివ్వకుండా జాగ్రత్తపడాలి. నిజాయతీగా మాట్లాడాలి. నిరాడంబరంగా మాట్లాడాలి. సందర్భానుసారం ఏం మాట్లాడాలో తెలుసుకుని మాట్లాడాలి. వ్యవహారం చక్కబెట్టుకు రావడానికి అప్రమత్తంగా మాట్లాడాలి.

ముందే దుర్యోధనుడు వచ్చినా, అర్జునుణ్ని ముందు పలకరించిన శ్రీకృష్ణుడు మాట్లాడిన విధానం, దాని వెనక ఉన్న రాజనీతిజ్ఞత గ్రహించాలి. కురుక్షేత్ర రణరంగం మధ్యలో రథాన్ని నిలిపి, అర్జునుడి విషాదం గ్రహించి, అతణ్ని యుద్ధం వైపు తిప్పిన ఆ భగవానుడి సంభాషణలు విశ్వస్ఫూర్తిదాయకమై భగవద్గీతగా వెలుగుతున్నాయి. ఆ పలుకుల వెనక ప్రస్తుత కాలానికి అవసరమైన వ్యక్తిత్వ వికాసం, మానవ సంబంధాల గురించి ఎన్నో విషయాలున్నాయి. ఇంతవరకు అంత అద్భుతంగా మాట్లాడిన అవతారమూర్తి కానరాడు.

బుద్ధుడు కొన్నివేల మైళ్లు తిరిగి, ఒక సంఘం స్థాపించి ఎంతో మందిని తనవైపు ఆకర్షించడానికి ఎన్నో సంభాషణలు చేశాడు. అతడి మాటలు వినడానికి జనం బారులు తీరారు. పరుగులు తీశారు. ఇప్పటికీ ప్రపంచంలో ఎన్నోచోట్ల బుద్ధుడి దివ్యమైన శక్తిమంతమైన మాటలు వినిపిస్తూనే ఉంటాయి.

చిన్న చిన్న ఉదాహరణలతో చక్కటి మహిమగల మాటలాడి తన దివ్యత్వం చూపించిన జినన్‌ను ఎన్నో మిలియన్ల మంది ఆరాధిస్తున్నారు. ఆయన వాక్యం శక్తి అందరికీ తెలిసిందే కదా. తన అనుభూతిని అందరికీ తెలిసిన ఉపమానాలతో హృదయంలో ముద్రించుకుపోయేటట్టు తెలియజేసిన రామకృష్ణ పరమ హంస సాధారణమైన మాటల ముందు కేశవచంద్ర సేన్ లాంటి పండితులు తలవంచారు. ఇచ్చిన కొన్ని నిమిషాల కాలాన్ని అపరిమితంగా సద్వినియోగం చేసుకుని చికాగో నగరంలో అద్భుత ప్రసంగం చేసి భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన వివేకానందుడి మాటలు అమెరికా అంతా మార్మోగాయి. దేశదేశాలు వివేకానందుడి వాక్కులకోసం పరితపించి పోయాయి. జ్ఞాన సరస్వతి వివేకానందుడి మాటలు నేటి యువతకు కూడా జీవన లక్ష్యంవైపు దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయి. అంకిత భావం కలిగి, శుద్ధత్వం సంపాదించుకుని లోక కల్యాణం కోసం జీవించిన గురునానక్, ఆదిశంకరుల వంటి మహాత్ముల సంభాషణలు మరచిపోగలమా?

అందరం మాట్లాడతాం. మంచిగా మాట్లాడదాం. మంచి కోసం మాట్లాడదాం. దీన, హీన జనుల పక్షాన నిలబడి మాట్లాడదాం. లోకం నీతిమార్గంలో నడవడానికి, మహనీయుల బోధలు అనుసరించడానికి జనులను జాగృతం చేయడానికి మాట్లాడదాం. నీకోసం నాకోసం మాటలు తగ్గించి పదిమంది మేలు కోసం పరులహితం కోసం అహోరాత్రాలు మాట్లాడదాం. అదే నిజమైన దైవస్తుతి.

జీవితంలో క్రమశిక్షణ, సమయ పాలన వుంటే మనిషి ఏదయినా సాధించగలడు. పనిలో నుంచే సంతోషాన్ని వెతుక్కోవాలి, ప్రతి ఒక్కరు ఆనందాన్ని స్వతహాగా సృష్టించుకోవాలి.

ఆలోచించకుండా మాట్లాడడం, గురి చూడకుండా బాణం వేయడం వంటిది. "తాను ఏమి మాట్లాడాలో తెలిసినవాడు, తెలివయినవాడు, తాను ఏమి మాట్లాడకూడదో తెలుసుకో గలిగినవాడు, వివేకవంతుడు." అన్నారు స్వామి వివేకానంద. ఎవరయితే మాటలవల్ల, చేతలవల్ల ఇతరులకు భాద కలిగిచకుండా వుంటారో వారే ఉత్తములు.

ఆకట్టుకునేలా మాట్లాడటం ఒక కళ. అయితే ఆ మాటలను ఎప్పుడు మొదలు పెట్టాలో, ఎప్పుడు ఆపాలో తెలియడం మరీ గొప్ప కళ. మాటలు చాలా పదునయినవి కనుక జాగత్తగా వాడాలి, బలమయినవి కనుక సున్నితంగా వాడాలి, ఖరీదయినవి కనుక పొదుపుగా వాడాలి. అందరిలాగా కేవలం నోటితో మాట్లాడితే సరిపోదు. మరింత ప్రభావితంగా ఉండాలంటే మనసుతో, శరీరంతో మాట్లాడాలి. మాటే సంపదలకు, మానవ సంబంధాలకు మూలం. మాటే స్నేహితుల్ని సంపాదించి పెడుతుంది. శత్రువుల్ని తయారుచేస్తుంది. మనిషికి భావవ్యక్తీకరణ గొప్ప ఆస్తి. ఏమి మాటలాడవనే దానికన్నా, ఏలా మాటలాడవనేదాన్ని బట్టి భావప్రసారణ మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. భావవ్యక్తీకరణ ఎంత గొప్పగా వుంటే ఫలితం అంత మహత్తరంగా ఉంటుంది.

అవసరం లేని విషయాన్ని మాట్లాడటం, అసందర్భమైన సమయంలో మాట్లాడకుండా ఉండటం కళ. తప్పు సంకేతం వచ్చేలా మాట్లాడటం మరీ దారుణం. చదవటం, రాయటం, మాట్లాడటం, వినటం, హావభావాలు, సంజ్ఞల మీద కమ్యూనికేషన్ అనేది ఆధారపడి ఉంటుంది. సంభాషణాన్ని రెండు రకాలుగా విడగొట్టవచ్చు. ప్రైవేట్ స్పీకింగ్, పబ్లిక్ స్పీకింగ్. ప్రైవేట్ కమ్యూనికేషన్‌లో నాలుగు అంశాలు దృష్టిలో పెట్టుకోవాలి.

1. మన మూడ్, మాట్లాడటానికి తగిన విధంగా ఉందా? 2. అవతలివారి మూడ్, వినటానికి సరైన స్థితిలో ఉందా? 3. అవతలివారి మూడ్‌ని, మన మాటల్తో మార్చగలిగే పరిస్థితి ఉందా? 4. అవతలివారి పరిస్థితిని బట్టి మన మూడ్ మార్చుకోనే అవసరం ఉందా?

ఈ చివరి దాన్ని భావోద్వేగ నియంత్రణ (ఎమోషనల్ కంట్రోల్) అంటారు.

ఐదు జ్ఞానేంద్రియాలతో మనం గ్రహించేది 'వాస్తవం'. అది దృశ్యం కావొచ్చు. పరిమళం కావొచ్చు. శబ్దం కావొచ్చు. అలా గ్రహించిన దాన్ని మనం ఏ విధంగా అన్వయించు కుంటామనేది మన 'ఫీలింగ్'.

'మాట్లాడటం సిల్వర్, మౌనం బంగారం (స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డెన్)' అన్న ఇంగ్లీష్ సామెత కరెక్టయితే అయ్యుండచ్చు గాక. దీని కన్నా మించిన సూక్తి 'సరైన సందర్భంలో సరిగ్గా మాట్లాడటం ప్లాటినం!'

నందమూరి అభిమానులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి : విల్లూరి విజ్ఞప్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సామాజిక సేవలో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ పోషిస్తున్న పాత్ర బహు ప్రశంసనీయమైనదని అతిథులు కొనియాడారు. జీవీఎంసీ 31వ వార్డు డాబా గార్డెన్స్ విశాఖ నగరపాలక సంస్థ రమాదేవి బానోజిరావు ప్రాథమికోన్నత పాఠశాలలో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 300 మంది విద్యార్థినీ విద్యార్థులకు నందమూరి అభిమానుల ద్వారా కంచాలు, గ్లాసులు పంపిణీ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు, నందమూరి అభిమానులు మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వాహకులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, విల్లూరి తిరుమలాదేవి దంపతులు నిస్వార్థంగా చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. పార్టీ పెట్టిన నాటి నుంచి నందమూరి పీఠాభిమానులుగా, చంద్రబాబు పిలుపు మేరకు పార్టీ ప్రతిష్టకు ఎనలేని సేవలందించారని ప్రశంసించారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పదవుల నాశించకుండా పార్టీ ఆదేశాల మేరకు ఎన్నో వ్యయప్రయాసలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలుగకుండా సుదీర్ఘకాలం సేవలందించిన విల్లూరి డాక్టర్ చక్రవర్తి దంపతులు ఉన్నత పదవులను అలంకరించి కార్యకర్తలకు మరింత చేరువై మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం నందమూరి అభిమానులు స్కూల్ బయటకు వచ్చి ఎమ్మెల్యే టికెట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్‌ను అభిమానులకు కేటాయించాలని విల్లూరి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు ఎస్ ఎస్ ఎన్ మూర్తి, దాసన సత్యనారాయణ, గుంప పిన అప్పలరాజు, కారి రాజేశ్వరరావు, వాసుపల్లి రామ్ కుమార్, అప్పారావు, కనకల క్రిను, పట్నాలక్రిను వల్లి రమణ, సింగంపల్లి మాధవి, గాంధ సత్య, పి మీనాక్షి, ఎల్ దుర్గా, రజిని, భరత్, అంజలి, చెన్నెల తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఇంటర్మీడియేట్, పది పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో ఇంటర్మీడియేట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతికి 65 పరీక్షా కేంద్రాలు ఇంటర్మీడియేట్ 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతం చేయాలని స్పష్టం చేసారు.

పది పరీక్షలకు 65 పరీక్షా కేంద్రాలు

పది పరీక్షలకు 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10,986 మంది విద్యార్థులు రెగ్యులర్ గాను, 955 మంది విద్యార్థులు ప్రైవేటు గాను మొత్తం 11,941 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. 65 మంది చీఫ్ సూపరింటెండ్లను, 563 మంది ఇన్విజిలేటర్లను, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందన్నారు. 22 పోలిస్ స్టేషన్లలో పరీక్షా పత్రాలను భద్రపరచాలని చెప్పారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేసారు.

ఇంటర్ పరీక్షలకు 27 కేంద్రాలు

మార్చి 1 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలకు 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

14611 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. జనరల్ 12054 మంది, ఒకేషనల్ 2557 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. 27 మంది పరీక్షా కేంద్రాలలో 27 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 610 మంది ఇన్విజిలేటర్లను రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ ను నియమించారని చెప్పారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సదుపాయాలు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో 144 సెక్షలను అమలు లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించి అవసరమైతే వైద్య సేవలు అందించాలని చెప్పారు. విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో బస్సులు నడపాలని ఆర్ టీసి అధికారులను ఆదేశించారు. ఎంపీడీ ఓలు పరీక్షలను పర్యవేక్షించాలని, మహిళా పోలీసుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, పరీక్షల సహాయ సంచాలకులు వినయ్ మోహనరావు, డీ. ఐ. ఇ. ఓ . అప్పలరాయు, డి.పి. ఓ, కొండల రావు, డి.టి.ఓ, ఎన్. లీలా ప్రసాద్, పాడేరు సి. ఐ. డి. నవీన్ కుమార్, ఎస్టీ ఓ కృపారావు, పబ్లిక్ ట్రాన్స్పోర్టు విభాగం సూపరింటెండెంట్ ఎన్. అప్పారావు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తికి నిలయంగా రెమో యాదవ్ సేవలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): చదువుతో పాటు క్రీడల్లో కూడా మంచిగా రానిస్తే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని గ్రహించి ఆవిధంగా రెమో లయన్స్ డ్రాగన్ మిక్సిడ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఫౌండర్ రెమో యాదవ్ యువతకు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.

ఏడవ అంతర్జాతీయ కరాటే పోటీల్లో భీమిలి మండలం నుండి పాల్గొన్న రెమో యాదవ్ శిష్యులు అత్యధిక ప్రతిభ కనబరచి అత్యద్భుతమైన పతకాలు సంపాదించారని వారందరికీ నా యొక్క కృతజ్ఞతలు అని గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3 వార్డులో ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తను నేర్చుకున్న విద్యను తనకే సొంతం కావాలని అనుకోకుండా కొంతమంది శిష్యులను తయారు చేసుకొని వారికి కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రెమో యాదవ్ సేవలు క్రీడా స్ఫూర్తికి ఆదర్శమని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా అత్యధిక ప్రతిభ కనబర్చాలని యువతకు వివరించడం అయింది. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఇలాంటి శిక్షణ తరగతులు చాలా అవసరమని అన్నారు. ఇది ముందుగా గ్రహించి కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కొన్ని వేలమందికి శిక్షణ ఇవ్వడంలో ఫౌండర్ రెమో యాదవ్ సేవలు చాలా గొప్పవని అన్నారు. వారికి ముందుగా అభినందనలు అని చెప్పారు. రెమో యాదవ్ మాట్లాడుతూ ఈ పోటీల్లో మా శిక్షణ కేంద్రం నుండి హాజరైన విద్యార్థులు 5 బంగారు, 7 వెండి మరియు 8 రజతాలు సంపాదించారని అన్నారు. ఇంకా ముమ్ముందు కోచింగ్ కేంద్రాలను పెంచి అత్యధిక యువతకు శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. బాడీ బిల్డర్గా, స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్గా, నేషనల్ పవర్ లిఫ్టర్గా ఎన్నో పతకాలు పొంది ఇలాంటి క్రీడల పట్ల యువతకు ఆశక్తి చూపించడానికి పరోక్షంగా దోహదపడిన మా అన్న గంటా నూకరాజుకి మా హృదయ పూర్వక ధన్యవాదములు అని రెమో యాదవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వరహాల రావు, కోశాధికారి అన్నారావు, బాక్సింగ్ కోచ్ లక్ష్మణరావు, సీనియర్ ఇన్స్ట్రక్టర్ పి. రమణ, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అట్టడుగు పేద వర్గాలకు బీజేపీ సిద్ధాంత కర్త పండిట్ దీన్ దాయల్ ఆశయాలు నెరవేర్చడమే నరేంద్రమోదీ ప్రభుత్వ ధ్యేయం అని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. పాడేరు గిరిజన మోర్చా కార్యాలయంలో ఏకాత్మ మానవతావాద' సిద్ధాంతాన్ని, 'అంత్యోదయ' మంత్రాన్ని అందించిన శ్రీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ వర్ధంతి సందర్భంగా ఆయనను ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యోదయ అట్టడుగు పేదలకు నేరుగా పథకాలను లబ్ధిదారులకు అందించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారు అని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ ఉపాది హామీ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు.ప్రతీ పేదవారికి ఉచితంగా బియ్యం సరఫరాకు మరో 5 ఏళ్ళు పొడిగింపు చేశారు అని ప్రతి పేదవారికి ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా 1,80,000 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, గిరిజన మోర్చా రాష్ట్ర మేధావులు కన్వీనర్ కె.పార్వతమ్మ, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంటోలి ఉమామహేష్, బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్ సంటోలి ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

గండిపేట స్కూలులో రాజకీయ శిక్షణ తీసుకున్నాం : మాజీ మంత్రి అయ్యన్న

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ స్థాపించిన కొత్తలో మొదటిసారిగా హైదరాబాద్‌లోని గండిపేట స్కూల్‌లో తాము రాజకీయ శిక్షణ తీసుకున్నామని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విజయ రామరాజు పేటలో జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం పేటలోని శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయాన్ని అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ, తెదేపా విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్‌లు ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ ఎన్టీ రామా రావు తమకు, కార్యకర్తలందరికీ శిక్షణ ఇచ్చేందుకు ఇద్దరిని ఎంపిక చేశారని అందులో ఒకరు తెలంగాణ మాజీ సీఎం కె.సి.ఆర్. అయితే మరొకరు దాడి వీరభద్రరావు అని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో తమకు చిన్న పిల్లలకు ఆర్థమయ్యేరీతిలో సబ్జెక్టులు తయారు చేయించి శిక్షణ ఇచ్చారన్నారు. దిల్లీ, ఇతర రాష్ట్రాల నుంచి రాజకీయ ప్రముఖుల ప్రసంగాలను నోట్స్ రూపంలో తయారు చేయించి ప్రసంగించడంలో శిక్షణ ఇచ్చేవారన్నారు. మైకులో ఎలా మాట్లాడాలి ఎంత దూరంలో మాట్లాడాలి, ప్రజలను ఏవిధంగా ఆకట్టుకోవాలో హైదరాబాదులోని 15 రోజుల పాటు అవిశ్రాంతంగా శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ కాలంలో మధ్యలో దీపావళి వస్తే తాము పండగ జరుపుకోడానికి ఎన్టీఆర్‌తో ఇంటికి వెళ్తామని చెప్పగా వద్దన్నారని చెప్పారు. నాగులచవితికి ఇంటికి వెళ్తామని చెప్పగా దానికి ఆయన నాగుల చవితి ఇక్కడే చేసుకోవాలని చెప్పి స్కూల్లోనే పాముల పుట్ట సెట్టింగు ఏర్పాటు చేయించి అక్కడే పుట్టలో పాలుపోయిం చేశారని చెప్పి అందరిని నవ్వుల్లో ముంచెత్తారు. ఎన్ని పార్టీలు వచ్చినా అంకితభావంతో తాము తీసుకున్న శిక్షణ ఇన్నేళ్లపాటు తెలుగుదేశం పార్టీని ఇంకా నడిపిస్తోందని అయ్యన్న చెప్పారు. ఈ కార్యక్రమంలో 82 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ పోలారపు త్రినాథ్, మళ్ల సురేంద్ర, బొడ్డేడ జోగినాయుడు, యర్రంశెట్టి నీలబాబు, బొడ్డ ప్రసాద్, మరిడిమాంబ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన వైసిపి సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పి.బోనంగి వైసిపికి చెందిన సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వరరావు సమక్షంలో తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు.

వెటర్నరీ అధికారిణి భాగ్యలక్ష్మి సేవలు చిరస్మరణీయం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస: పాలకొండ లార్డ్ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి మృతి చెందిన వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిణి ఎం. భాగ్యలక్ష్మి (51) సంస్మరణ సభ తగరపువలసలో ఆదివారం జరిగింది. భాగ్యలక్ష్మి సహచరులైన ఎల్ వీ జి జే కళాశాల పూర్వ విద్యార్థులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరై ఆమెతో తమ పరిచయాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్యక్షులు, మందస మండల ఈవోపీఆర్డి రఘుపతి మాట్లాడుతూ స్నేహానికి ప్రాణం ఇచ్చే ఆమె అకాల మరణం తీరని లోటన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో ఉత్తమ సేవలను అందించిన ఆమె చిరస్మరణీయురలాన్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు గౌరీ మాట్లాడుతూ తాము ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ఒకే చోట చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఆమె కోసం రాసిన కవితలను చదివి వినిపించారు. భాగ్య లక్ష్మి తల్లికి, పిల్లలకు తమ సానుభూతి తెలిపారు. అంతకు ముందు ఆమెకు సంతాపం తెలుపుతూ కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీడీఓ కె. శేషు బాబు, క్రికాకుళం ఏఓర్ డీఆ రాధా రాణి, సీతంపేట ప్రాంతీయ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ఉషా, మందస మండల పంచాయతీ విస్తరణాధి కారి రఘుపతి, పద్మనాభం మండల సూపరింటెండెట్ పోలు బోతు రాధ, జీవీఎంసీ ఏ ఈ. మహేష్, ప్రధానోపాధ్యాయులు చిన్నమ్మలు, గౌరీ, కాళీ ప్రసాద్, ఎస్ బీ ఐ మేనేజర్ జువ్వాది రవి, ఎల్ ఐ సీ మేనేజర్ రాధా కృష్ణ, పార్థ ట్రస్ట్ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

స్పందన లో పెట్టుకున్న అర్జీలను వెంటనే పరిష్కరించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందనలో ప్రజలు పెట్టుకునే అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులతో మాట్లాడి వారికి సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జ.కేశవ నాయుడులతో కలసి స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

స్పందనలో 167 అర్జీలను ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై అందజేసారు.

కురుపాం మండలం నాయుడుగూడ గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు మరియు గ్రామంలో ఉన్న గిరిజనులు ఆటవీ ఉత్పత్తులను అమ్ముకోవడానికి దూర భారం మోసుకుని వెళ్ళవలసిన అవసరం ఉన్నందున రైతులు యిబ్బందులు పడుతున్నారని కావున జంబిరి నుంచి నాయుడుగూడ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఊయక నాగేశ్వరరావు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

గుమ్మలక్ష్మిపురం మండలం భద్రగిరి పి.టి.జ బాలికల పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్ ను నియమించాలని పి. రంజిత్ కుమార్ కోరారు.

మక్కువ మండలం పాతమడవలస గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక రాకపోకలు సాగించుటకు చాలా ఇబ్బంది పడుతున్నామని పాత మాడవలస గ్రామం నుండి కొత్త మాడవలస గ్రామం వరకు రోడ్డు మంజూరు చేయాలని సిహెచ్.బిడ్డో మరియు గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

సాలూరు మండలం సాలూరు గ్రామంలో అరుసంధిలో కాలువలు లేక పూడిక తీయకపోవడం వలన అనారోగ్యానికి గురవుతున్నామని, వీధి లో నీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని వి. రంజిత్ కుమార్ వినతి పత్రం సమర్పించారు.

కురుపాం మండలం కురుపాం గ్రామానికి చెందిన పి. కళావతి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరారు.

గుమ్మలక్ష్మిపురం మండలం ఎల్విన్ పేట గ్రామానికి చెందిన బి. సూరమ్మ వ్యవసాయ భూములకు మోటార్, విద్యుత్ కలెక్షన్ కల్పించాలని దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన టి.లీల జగనన్న చేయూత ఇప్పించాలని కోరారు.

సీతానగరం మండలం చినబోగిలి గ్రామానికి చెందిన వి. తిరుపతి తన భూమిని చేరే వారు ఆక్రమణ చేసి ఉన్నారని, వారిపై చర్యలు తీసుకొని భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు.

గరుగుబిల్లి మండలం రావివలస పంచాయతీలో లఖనాపురం రెవెన్యూ పరిధిలో గల భూములకు అడంగల్ మరియు 1బి లలో గల లోపాలను సవరించాలని ఎం.భాస్కరరావు వినతి పత్రం సమర్పించారు.

పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన టి. గోవింద రావు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. ఈ సమావేశం లో జిల్లా వైద్యఆరోగ్య అధికారి బి. జగన్నాధం, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి రామచంద్ర రావు, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, జిల్లా ప్రజా రవాణా అధికారి టి. వి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జోగారావు చేతుల మీదుగా పిఏసిఎస్ మెడికల్ షాప్ ఘనంగా ప్రారంభోత్సవం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో అతిథులుగా డిసిసిబి చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోనే ప్రప్రథమంగా పార్వతీపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల ప్రధాన రహదారి రాయగడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి కేంద్రము (మెడికల్ షాప్) నూతనంగా ప్రారంభోత్సవ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు డిసిసిబి చైర్మన్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులుతో కలిసి ఆయన చేతులు మీదుగా ఘనంగా ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వి చిన రామి నాయుడు, డైరెక్టర్ అంబటి రాధా కృష్ణం నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు కాపారపు సత్యన్నారాయణ, సెక్రెటరీ ఎస్ నారాయణరావు, మండల పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పట్టణం పుర వీధులలో అమ్మవారి నామ సంకీర్తనతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మూల విరాట్టుకు క్షీరాభిషేకములు, పంచామృతాలు అభిషేకం నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. గోపూజ, అన్నదానం నిర్వహించారు. ఆలయ మండపంలో 102 వెండి ప్రమిదలతో అమ్మవారికి దీపారాధన చేసిన అనంతరం ప్రసాద వితరణ నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు బిళ్ళ పాటి కృష్ణ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి కొరుపోలు జగదీశ్వర రావు, కోశాధికారి శ్రీధర్రాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పుల శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సప్పేల మామిడి గ్రామానికి రోడ్డు నిర్మాణం చెయ్యాలి

పాడేరు/జి మాడుగుల, (విశాఖ సమాచారమ్): సప్పల మామిడి గ్రామానికి రోడ్డు సౌకర్యం, ప్రధానమంత్రి అవాస్ యోజన లబ్ధిదారులకు వారి ఖాతాలో డబ్బులు జమ చెయ్యాలని బీజేపీ నేత కురుసా పార్వతమ్మ డిమాండ్ చేశారు.

పాడేరు అసెంబ్లీ జి మాడుగుల మండలం కుంబిడిసింగ్ పంచాయతీ సప్పల మామిడి గ్రామంలో పల్లెకు పోదాం బీజేపీ కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడడం జరిగింది. ఈ గ్రామంలో ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహాలు మంజూరు చేసినా పలువురు లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలు తారు మారు కావడం వల్ల డబ్బులు వేరే ఖాతాలో పడుతున్నాయి అని వారు వాపోయారు. ముప్పల సత్తిబాబు లబ్ధిదారుడికి కాకుండా నిత్తమామిడి సాగిన మురళీమోహన్ ఖాతాలో జమ అయ్యిందని వారు వాపోయారు. వారికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమా మహేశ్వరరావు, గిరిజన మోర్చా రాష్ట్ర మేధావులు కన్వీనర్ కురుసా పార్వతమ్మ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, గిరిజన మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ ఎన్ శివ కృష్ణ, నూకరాజు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

14న జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో ఎం. పోలినాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశానికి సభ్యులు, అహ్వానితులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పీ సీఈవో సూచించారు.

సాయుధ బలగాల వార్షిక సమీకరణను ప్రారంభించిన జిల్లా అదనపు ఎస్పీ జి.విజయభాస్కర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాబోయే ఎన్నికల నిమిత్తం శారీరకంగా దృఢంగా, మానసికంగా చురుకుగా ఉండి ఎటువంటి అవరోధాలనైన సమర్థవంతంగా అధిగమించే విధంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ అన్నారు.

జిల్లాలో పలు కీలక సేవలు అందించే సంక్లిష్ట విభాగమే ఆర్మ్డ్ రిజర్వు పోలీసులన్నారు.

ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబిలైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. మొబిలైజేషన్ కార్యక్రమంలో వృత్తిపరమైన నైపుణ్యాలు, మెలుకవలు, ఇన్‌డవుట్ డోర్ క్లాస్‌లు, సర్వీస్ రూల్స్ విషయాలను ఆనందంగా సహోద్యోగులతో కలిసి విజయ వంతంగా రీఫ్రెష్ ట్రైనింగ్ ముగించాలని, శుభాకాంక్షలు తెలిపారు.

అత్యాధునిక ఆయుధాల నిర్వహణ మరియు ఉపయోగంతో పాటు ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వివిఐపి ఎస్కార్ట్స్, పీఎస్ఓ, బందోబస్తు మొదలగు అన్ని అంశాల గురించి పూర్తి అవగాహన పొందండి. ఉద్యోగ విరామంలో దొరికే సమయాన్ని కుటుంబంతో గడుపుతూ, పిల్లల క్రమశిక్షణ, వారి విద్యాభ్యాసం, పురోగతి తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు.

ఏ.ఎస్.ఆర్ జిల్లా ఏ.ఆర్ అదనపు ఎస్పీ సత్తిరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చి ఉత్సాహపరిచినందుకు అదనపు ఎస్పీకి ధన్యవాదాలు తెలిపి, వార్షిక సమీకరణలో పొందుపరిచిన అంశాలను, మెలుకవలను నేర్పిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పి సత్తి రాజు, ఏ.ఆర్ డీఎస్పి పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, అరవింద్ కిషోర్, ఆర్ఎస్ఐలు ఆదినారాయణ, నాయుడు మరియు ఏ.ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 201 వినతులు

విజయనగరం: జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల, డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, మెప్మ పి.డి సుధాకర్ రావుతో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 201 వినతులు అందాయి. రెవెన్యూ శాఖ సమస్యలపై 144, డి.ఆర్.డి.ఏ.కు సంబంధించి 06, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 11, జిల్లా పంచాయతీ విభాగానికి 15, గృహనిర్మాణ శాఖకు 05, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 03, ఏ.పి. విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 03 వినతులు, మున్సిపల్ శాఖకు 12 చొప్పున వినతులు అందాయి.

నిబంధనల మేరకు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు :

ఎన్నికల విధుల నుండి ఎవరిని మినహాయించాలో ఎన్నికల విభాగం వారు నిర్ణయిస్తారని, వాస్తవ పరిస్థితుల్ని మాత్రమే మినహాయింపులకు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్పందన అనంతరం అధికారులతో మాట్లాడుతూ చాలామంది అధికారులు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు కోరడం జరిగిందని. రెగ్యులర్‌గా విధులకు హాజరవుతున్న వారిని వారి వాస్తవ పరిస్థితి ఆధారంగా మినహాయించడం జరుగుతుందని తెలిపారు. బాలింతలను 3 నెలల వరకు, వికలాంగులకు 75 శాతం పైబడిన వారికీ మినహాయించడం జరుగుతుందని తెలిపారు. రిటైర్మెంట్‌కు 3 నెలల తర్వాత వారికి మినహాయింపు ఉండదని, జూన్ 30 లోపల రిటైర్ అయ్యే వారికే ఎన్నికల విధుల నుండి మినహాయిస్తామని తెలిపారు.

వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను నియామకం చేయుటకు మార్చ్ 31 లోపల నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉందని, ఈ నెలాఖరు లోపల అన్ని శాఖలలో ఉన్న ఖాళీల వివరాలను తెలియజేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ప్రమాద బాధితులకు రూ.59 లక్షల పరిహారం

పాడేరు, (విశాఖ సమాచారమ్): పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు (ఆర్టీసి) బస్సు ప్రమాద బాధితులకు రూ. 59 లక్షల పరిహారం పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. 2023 ఆగస్టు 20వ తేదీన పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ పరిధిలోని ఘాట్ రోడ్డులో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.బస్సు (ఎపి 31 జెడ్ 0285) ప్రమాదానికి గురైన సంఘటన విధితమే. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు కుటుంబాలకు ఒక్కొరికి రూ.10 లక్షల చొప్పున అప్పట్లోనే పంపిణీ చేసామన్నారు. బస్సు ప్రమాద బాధితులు 31 మందికి రూ.39 లక్షల పరిహారాన్ని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి బాధితులకు చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు రూ.59 లక్షలు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మిగిలిన 31 మందిలో తీవ్రంగా గాయ పడిన ఇద్దరకు రూ.5 లక్షల చొప్పున, స్వల్ప గాయాలైన 29 మంది బాధితులకు రూ.1 లక్ష చొప్పున పరిహారం అందిస్తున్నామన్నారు.

పాడేరు శాసన సభ్యురాలు కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రమాదంలో గాయ పడిన ప్రతీ ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిందన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరకి వెంటనే రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి, పలువురు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపైన కలెక్టర్‌కు వినతి - పరిష్కారానికి కృషి చేస్తా : జిల్లా కలెక్టర్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం అనకాపల్లి జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పైన పరిష్కారం కృషి చేయాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శేఖర్‌ల ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో భాగంగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టికి వినతి పత్రం అందజేశారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడేషన్‌లతో సంబంధం లేకుండా యాజమాన్యం గుర్తింపు కార్డులతో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, అనకాపల్లి జిల్లా పాత్రికేయులకు బస్సుల్లో ఉమ్మడి జిల్లా విశాఖకు వర్తించుటట్లు ఆదేశాలు జారీ చేయాలని, పెండింగ్లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరుతూ ఈ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులతో పాటు సీనియర్ పాత్రికేయులు పలువురున్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీల ముగింపు కార్యక్రమం విజయ వంతం చేయాలి : మాజీ మంత్రి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం నాడు భీమిలి నియోజకవర్గం పరిధిలో గల పి.యం.పాలెం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు ముగింపు కార్యక్రమముకు విచ్చేస్తున్న సందర్భంగా ముగింపు క్రీడలు రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు ఉన్నప్పటికీ ఉత్తరాంధ్రకు సంబంధించిన సిద్ధం కార్యక్రమం మన నియోజకవర్గంలో పెట్టడం ఒక గొప్ప విషయం అయితే ఇప్పుడు ఆడుదాం ఆంధ్రా క్రీడలు ముగింపు కార్యక్రమం కూడా మన భీమిలిలో నిర్వహించడం మరో సంతోషించ దగ్గర అంశం కనుక ప్రతీ ఒక్కరు, ప్రతీ విషయంలో బాధ్యతలు తీసుకుని కార్యక్రమం విజయవంతం చేయాలని నియోజకవర్గం వైసిపి శ్రేణులకు పిలుపునిస్తారం జరిగింది.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు - కార్యకర్తలు, పాల్గొన్నారు.

డా॥ వెంపాడకు ఏషియన్ ఐకానిక్ 2024 అవార్డు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ముంబాయి అంధేరి వెస్ట్ ముక్తి కల్చరల్ హబ్‌లో రామ్ కుమార్ పాల్ 64 ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఏషియన్ ఐకానిక్ అవార్డు 2024e భాగంగా తగరపు వలస నిత్య సేవకులు వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు డా॥ వెంపాడ శ్రీనివాసరెడ్డికి సోసల్ సర్వీసులో భాగంగా బెస్ట్ సోషల్ సర్వీస్ ఏషియన్ ఐకానిక్ 2024 అవార్డును సోనూ సూద్ ఫిల్మ్ యాక్టర్ మరియు సోనూసూద్ ఫౌండేషన్ అధ్యక్షులు చేతులు మీదుగా అవార్డు అందజేశారు. తరువాత వెంపాడ మాట్లాడుతు 365 రోజులు సేవలు చేస్తున్న నాకు ఈ అవార్డు దైవంతో సమానం ఒక మంచి వ్యక్తి చేతులు మీదుగా అందుకోవడం గర్వంగా ఉంది అన్నారు. త్వరలో విశాఖపట్టణం వస్తే మీ సేవలలో నేను కూడా పాల్గోంటాను అన్నారు.

ఈ అవార్డు నాతో సేవలు చేస్తున్న కుటుంబ సభ్యులందరికి మరియు దాతలకు VSR కుటుంబ సభ్యులందరికి త్రివోయిలాసులకు ప్రతీ ఒక్కరికి పేరు పేరున అంకితం చేస్తున్నాను అని డా॥ వెంపాడ శ్రీనివాస రెడ్డి అన్నారు.

పరవాడలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు

వాహనాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 11 లో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ డంపర్లు, 200 యంత్రాలను పోలీసులు దాడి చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి సీఐ బాల సూర్యారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పరవాడ సర్వే నెంబర్ 11 లో అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారని సమాచారంతో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించారు. 200 యంత్రముతో లారీలకు గ్రావెల్ లోడు చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులను చూపించమని కోరగా వారి వద్ద ఎటువంటి అనుమతులు లభించలేదు. దీనితో యంత్రాలను, లారీ డంపర్లను, డ్రైవర్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

స్పందనకు 380 అర్జీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం మరింత వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీదారునకు తప్పక తెలియజేయాలన్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి కె.ఆర్.సి.సి. ఉప కలెక్టర్ ఏ.మహేష్, డిఆర్ఓ డిఆర్డిఏ పిడి శచీదేవి, భూమి సర్వే ఏ.డి. ఎస్.గోపాలరాజ స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

త్వరలో జీవీఎల్ వైజాగ్ ఐడల్

గోడ పత్రిక ఆవిష్కరించిన కేంద్ర నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, భారత దేశ అన్ని ప్రాంతాల్లో యువతలో ప్రావీణ్యాన్ని వెలికి తీసే విధంగా నైపుణ్యంతో కూడిన కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు బీ జె పీ రాజ్య సభ ఎం.పీ జీ.వీ.ఎల్ నరసింహారావు తెలిపారు. స్థానిక పార్క్ సాగరమాల ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో త్వరలో జరగనున్న వైజాగ్ ఐడల్ పోస్టర్ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను కేంద్ర నైపుణ్య అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్ విడుదల చేశారు. ఇందులో సింగింగ్, భారతీయ సంప్రదాయ నృత్యాలు, పాశ్చాత్య నృత్య విభగం, ప్రత్యేక టాలెంట్ (మ్యూజిక్, మిమిక్రీ, మేజిక్, ఆర్ట్స్), బాక్స్ క్రికెట్ ఇలా విభాగాలలో పోటీలు ఉంటాయని, 8-17, మరియు 18-25 సంవత్సరాల వారికి ఈ పోటీలు ఉంటాయని జీవీ ఎల్ తెలిపారు. కార్యక్రమంలో బీ జె పీ సిటీ అధ్యక్షులు రవీంద్ర రెడ్డి, అంతర్జాతీయ ఈవెంట్ దర్శకులు వీరుమామ పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన అందరి బాధ్యత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సికిల్ సెల్ ఎనీమియా (కొడవలి కణం రక్తహీనత) నిర్మూలనను ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం ఆయన గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈ వ్యాధి ఎర్ర రక్తకణాల రుగ్మతల మూలంగా వచ్చే రక్తహీనతని తెలిపారు. ఈ వ్యాధి జన్యువరంగా గిరిజన సమూహాలలో ఎక్కువగా వస్తున్నట్లు నివుణులు తెలిపారన్నారు. కాని, ఇతర సమూహాలలో కూడా వస్తున్నట్లు గుర్తించారన్నారు. ప్రతివారు వ్యాధి పట్ల అవగాహన కలిగి వుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. హేమంత్ మాట్లాడుతూ రక్తహీనత, కళ్లు పసుపురంగుకు మారడం, తీవ్రమైన ఒళ్ళు, కీళ్ళనొప్పులు, శ్వాస ఇబ్బందులు, అలసట మొదలైన లక్షణాలు కనిపిస్తాయన్నారు. సరియైన వైద్యం, నియమబద్ధ జీవిత అలవాట్ల ద్వారా నియంత్రించ వచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. బి.దయానిధి, కెఆర్ సిసి ఉప కలెక్టర్ ఏ. మహేష్, ఎ.టి.డబ్ల్యుఓ నాగ శేరష, డి.పి.ఓ. ఆర్. శిరిషారాణి, డిఆర్ డిఏ పి.డి. శచిదేవి, భూ సర్వే ఏ.డి. ఎస్.గోపాలరాజా తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు రోటరి గోల్డ్ సభ్యులు : డా॥ రావు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ మరియు శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో నవరివార సకుటుంబ సమ్మేళనం మాఘ మధురిమలు ఘనంగా నిర్వహించబడింది. స్థానిక జ్యోతుల వెంకటేశ్వరరావు మామిడి తోటలో సుమారు ఆరు గంటల పాటు ఈ వేడుకలు జరిగాయి. తొలుత క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది నరహరి శెట్టి రవికృష్ణ దంపతులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం కార్యదర్శి జె. చంద్రరావు (చందు) దంపతులు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎస్.వి.ఎస్. రావు మాట్లాడుతూ రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ సభ్యులు సమాజంలో వినూత్న సేవా కార్య క్రమాల నిర్వహణతో పాటు నిస్వార్థ సేవకు శ్రీకారం చుట్టారని అన్నారు. సమాజంలో ఉన్నత స్థానంలోను మరియు ఉన్నత భావాలు కలిగిన వ్యక్తులు ఈ క్లబ్‌లో సభ్యులుగా ఉండడం ఒక వరంగా ప్రస్తావిస్తూ వారి సంఘటిత సేవల ద్వారా సమాజానికి ఎన్నో అరుదైన శాశ్వతమైన సేవలను అందించి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. గోల్డెన్ జూబ్లి క్లబ్ రోటరి డిస్ట్రిక్ట్‌లోనే ప్రత్యేక గుర్తింపు పొందడమే కాక క్లబ్ చేస్తున్న సేవలు ఇతర క్లబ్‌లతో పాటు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలబడింది అనడంలో సందేహం లేదన్నారు. శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత జ.శ్యామ్ మరియు చేయూత సేవా సంస్థ వ్యవస్థాపకులు చేయూత రవి నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో ప్రయోజనమే కాక వేలాది కుటుంబాలకు తోడ్పాటుగా ఉండని అభినందించారు. ఈ సందర్భంగా ఇటీవల పోలీస్ మరియు రెవెన్యూ పోటీ పరీక్షలలో అధిక సంఖ్యలో ఉత్తీర్ణతా శాతం కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించిన జి.శ్యామ్ దంపతులను ఘనంగా సత్కరించారు.

రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ అధ్యక్షులు నరహరిశెట్టి రవికృష్ణ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇటువంటి కుటుంబ సమ్మేళనాలకు సభ్యుల సహకారం అందించడం ముదావహమని జి.శ్యామ్ సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో డా.టి.వి. బాలకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ ఉదయ భాను, ప్రోగ్రామ్ కన్వీనర్లు మాచారెడ్డి, చిరంజీవిరెడ్డి, బచ్చు రాజేష్, తాళ్ళూరి శ్రీనివాసరాజు, డి.ఎ.ఎన్. ప్రసాదవర్మ, బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డా.రామకృష్ణ, కార్యదర్శి చార్మినార్ వర్మ, ఓల్డేజ్ హోం చైర్మన్ ధనసాగర్ ప్రసాద్, కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వర రావు, పాబోలు చినవున్నయ్య, వెల్సా ఆనంద్, క్లబ్ కోశాధికారి పవన్, బేకుమూడి సూర్య నారాయణ, ఉషారాణి, డా.గొడవర్తి సత్యమూర్తి, డా.పరశురామ్‌తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

విశాఖపట్నం రేంజ్ డీఐజీగా బాధ్యతలు స్వీకరించిన విశాల్ గున్ని

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా విశాఖ రేంజ్ డీఐజీగా విశాల్ గున్నీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ డీసీపీ(లా & ఆర్డర్)గా పనిచేస్తూ పదోన్నతిపై వచ్చారు. వీరు 2010 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. విశాఖపట్నం రేంజ్ ఐజీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.హరికృష్ణని డీజీపీ కార్యాలయంలో ఐజీ పర్సనల్‌గా బదిలీ చేశారు. విశాల్ గున్ని 2013 నుండి 2015 వరకు నర్సీపట్నం సబ్ డివిజన్ ఏఎస్పీగా మరియు పదోన్నతిపై ఓ.ఎస్.డీగా విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేసిన అనుభవం విశాఖపట్నం రేంజ్‌పై అవగాహన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రేంజ్ పరిధిలోని ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తమ శాఖలోని అన్ని విభాగాలను పట్టిష్ట పరిచేందుకు కృషి చేస్తానని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రజల లక్ష్యంగా పోలీస్ స్టేషన్ స్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చేయటమే తన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. అదేవిధంగా మన్యం, పాడేరు వంటి ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెడతానన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తూ ముందుకు వెళతానని అన్నారు. తాను అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్తలు ప్రచురించే ముందు తనను లేదా తమ ఎస్పీ స్థాయి అధికారులను సంప్రదించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని ఈ రోజున సోషల్ మీడియాలో పలువురు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వార్తలు ప్రచురించడం వల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని కావున వార్త ప్రచురించే ముందు దానిని నిజనిర్ధారణ చేసుకోవాలని తద్వారా పత్రికలు విలువలు కూడా పెరుగుతాయని ఆయన మీడియాను కోరారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీజజి ని రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంతర్జాతీయ కిక్ బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్న ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సతీష్, మనోజ్‌లు

మచిలీపట్టణం, (విశాఖ సమాచారమ్): వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ (డబ్ల్యూ ఎకేఓ) ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు న్యూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోనున్న కే డి జాదవ్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగిన 3వ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో మచిలీపట్టణంకి చెందిన చలాది సతీష్ రెండు సిల్వర్ మెడల్స్ సాధించగా, మరొక బాక్సింగ్ ఫైటర్ మనోజ్ ఒక రజత పతకాన్ని కైవసం చేసుకుని ఆంధ్రప్రదేశ్ తో పాటు మచిలీపట్టణం పేరును, అలాగే వీరిద్దరూ కూడా ఎంతో అనుభవమున్న దిగ్గజాలతో తలపడి 'విజయమో..' అన్నరీతిలో జరిపిన పోరాటంలో కిక్ బాక్సింగ్ పోటీల్లో అంతర్జాతీయంగా భారత్ జండాను వేగురవేశారు.

సతీష్-84 కే. జి కేటగిరి లో తన ప్రత్యర్థి అయిన కిక్ లైట్ ఫైటర్‌లో రెండు సార్లు యు ఎఫ్ సి లో ఛాంపియన్ ఎం ఎం ఎ ఫైటర్, కోచ్ కూడా అయిన ఉజబేకిస్తాన్‌కి చెందిన డిజెరెప్ సుఖారత్‌పై విజయం సాధించి ఒక సిల్వర్ మెడల్ ని సాధించగా,లైట్ కాంటాక్ట్ ఫైట్‌ని కూడా ఓడించి ఫైనల్‌కి చేరుకున్నాడు. ఫైనల్ లో భారత్ లోని పుదుచ్చేరి కి చెందిన రంగనాథన్ మోహనే తో తలబడి రెండవ సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. మచిలీపట్టణంలోని ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు చలాది పూర్ణచంద్ర రావు కుమారుడైన సతీష్ 2021 లో గోవాలో జరిగిన జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో 74 కిలోల కేటగిరిలో కేరళకు చెందిన ఫైటర్ పై ఫైనల్లో విరోచితంగా పోరాడి స్వర్ణపతకాన్ని సాధించి జాతీయ విజేతగా నిలిచాడు. విజయవాడ గుంటుపల్లిలోని డాన్ బాస్కోస్కూల్, మచిలీపట్టణం నిర్మలా హై స్కూల్‌లోను, నోబెల్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా ఎం సి ఎ విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం గురుగావ్ బేస్‌గా అమెరికాకి చెందిన సెంట్రిక్ కన్సల్టింగ్ కంపెనిలో సీనియర్ కన్సల్టెంట్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

అలాగే మరో క్రీడా కారుడు దాసరి మనోజ్ -94కిలోల కేటగిరిలో లైట్ కాంటాక్ట్ ఫైట్‌లో ఎంతో అనుభవంతో పాటు ఎస్ పి జ, ఎస్ ఎస్ జ లాంటి అత్యుత్తమ రక్షణ దళాలకు మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్‌గా వున్న మాజీ ఆర్మీ కి చెందిన క్రీడా కారుడు రాజేంద్రన్ రాజకుమార్‌పై విజయం సాధించి సిల్వర్ మెడల్‌ని కైవసం చేసుకున్న మనోజ్ విద్యాభ్యాసం నిర్మలా హైస్కూల్, నోబెల్ కాలేజ్‌లలో సాగింది. అనంతరం ఎం ఎస్ సి ఎలక్ట్రానిక్స్ పూర్తిచేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో నోవార్టిస్‌లో సాఫ్ట్ వేర్ నిపుణుడిగా పనిచేస్తున్న మనోజ్ తండ్రి ఎపి ఎస్ ఆర్ టి సి లో ఉద్యోగం చేసి పదవి విరమణ చేశారు.

ఈ ఇరువురు కూడా ఆంధ్ర ప్రదేశ్‌లోని మచిలీపట్టణముకి చెంది అనేక సంవత్సరసలు ఒకే చోట విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగ రీత్యా బెంగళూరులో వుంటూ మార్షల్ ఆర్ట్స్ లో కూడా పరిపూర్ణత సాధించారు. అనంతరం వారిరువురు బెంగళూరులోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎయిట్ లింబ్స్ అండ్ ఫిట్నెస్ సెంటర్‌లో మాస్టర్స్ వినోద్ రెడ్డి, పునీత్ రెడ్డి ల నేతృత్వంలో శిక్షణ పొంది వారిచ్చిన శిక్షణ, మెలుకువల వాలనే తాము జూనియర్లం అయినప్పుటికి ఎన్నో పోటీల్లో పాల్గొన్న ప్రపంచం చాంపియన్లతో ధైర్యంగా తలబడి వధకాలు సాధించామని వారు ఆ ఇన్స్టిట్యూట్ మరియు మాస్టర్స్ పట్ల గర్వంగా చెప్పారు. అలాగే వర్క్ ఫ్రమ్ హోమ్ లో విజయవాడలో వున్న సమయంలో తమ కోచ్ హేమంత్ రెడ్డి మమ్ములను తీర్చి దిద్ది విలువైన సలహాసలు, మెలుకువలు నేర్పించారు.

అంతర్జాతీయ పోటీల్లో సిల్వర్ మెడల్స్ పొందేందుకు తీర్చిదిద్దిన మాస్టర్ వినోద్ రెడ్డి, కోచ్ హేమంత్ రెడ్డి ల శిక్షణ వల్లే ఈ విజయం సాధించామని వారు ఉద్వేగంతో చెప్పారు.

భారత ప్రభుత్వ స్పోర్ట్స్ మరియు యువజజనా సర్వీస్ మంత్రిత్వ శాఖ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) ఓలింపిక్స్, ఖేలో ఇండియాల గురజంపు పొందిన ఈ వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ అర్గనైజేషన్, ఇండియా నిర్వహించిన ఈ పాటర్లకు , తమలోని చురుకు తనం, తమ పాటల మెలుకువలు పరిశీలించి, తమకు అంతర్జాతీయ పోటీలకు ఎంపిక చేసిన కర్నాటక కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కి సతీష్, మనోజ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

సంవత్సరీకము

పూజ్యులు మా తండ్రిగారైన

కీ॥శే॥ శ్రీ కాదంబరి హనుమంతరావు గారు

కార్యక్రమములు

ది. 24-02-2024 వ తేదీ - ఊనాబ్దీకము

25-02-2024 వ తేదీ - సంవత్సరవియోకము

26-02-2024 వ తేదీ - ఆబ్దీకము

మా తండ్రి గారు కాదంబరి హనుమంతరావు గారి సంవత్సరీకము కడలి గ్రామములో మా స్వగృహమందు జరిపించు చున్నాము కావున తప్పక రావలసినదిగా కోరుచున్నాము.

కుమారులు

కాదంబరి శేషసాయి (9989509171)

కాదంబరి రాజశేఖరరావు (9963141361)

కాదంబరి కేశవకుమార్ (9989712199)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676